ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మున్సిపల్ స్థలాల్ని కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు:ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరిక

కాకినాడ | సంపుటి:01 | సంచిక:35 | మంగళవారం ఫిబ్రవరి 11, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-
published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# నీతి లేనిది ప్రజలకా.. ? అధికారులకా..?

## ప్రజాస్వామ్య వ్యవస్థకా..?



-గడియకో నీతి...వార్డుకో నీతి... నిర్మాణానికో నీతి ఉంటుందా ..
-ఒకరు చేస్తే తప్పు కాదు..అందరూ అదే చేస్తే ఏమవుతుంది..
-అన్ని తప్పులు చేస్తుంటే అపలేని వ్యవస్థలెందుకు..
-అధికారం ఉందని అడ్డగోలుగా అనుమతులు ఇస్తారా..
-ఆదివారమయితే అసలు ఉలకరు...పలకరా..
-ప్రభుత్వమనేది ఒక ట్రస్టీ మాత్రమే కాదా..
-ఇన్ని అడ్డగోలు పనులు చేస్తూ అబండాలు వేస్తారా..
-మీ అన్యాయాన్ని ప్రశ్నిస్తే అంత బాధగా ఉంటుందా..
-ప్రజల జీతాలు తింటూ ప్రజలకే మోసం చేస్తారా..
-ప్రశ్నించే వారు లేరని ఇంత పనికిమాలిన పనులు చేస్తారా..
-ఇంత పతనావస్థ కు పాలకులు దిగజారి పోయారా...
-అలాంటప్పుడు ఎందుకింత ఆర్భాటాలు...అలంకారాలు
-పాత బిల్డింగ్ పై కొత్త బిల్డింగ్ వేయొచ్చా..
-పడిపోయి ప్రాణాలు పోతే ఆ ప్రాణాలు తిరిగి తెప్పిస్తారా..
-ఈ తప్పుడు అధికారుల తప్పిదాలకు బాధ్యత ప్రభుత్వాలపై లేదా..
-అబద్దాలతోనే అన్నీ సరి చేస్తారా..
-ఎందుకింత అన్యాయం.. ఎవరు చేస్తారు న్యాయం

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

Ignorance of the law is no excuse""చట్టం యొక్క అజ్ఞానం క్షమించరాదు" అనేది చట్టపరమైన సూత్రం. దీని అర్థం, చట్టాన్ని ఉల్లంఘించినా, దాని గురించి తెలియక పోవడం వల్ల క్షమణ పొందలేము. అంటే చట్టాన్ని పాటించకపోవడం సాకు కాదు.చట్టాన్ని ఉల్లంఘించినా, దాని గురించి తెలియకపోవడం వల్ల క్షమణ పొందలేము.చట్టం యొక్క అజ్ఞానం వల్ల చర్యలను సమర్థించలేము.ఏ వ్యక్తి తప్పు చేయలేరు ఆ తర్వాత దాని గురించి తెలియకుండా రక్షణను క్లెయిమ్ చేయలేరు.ఇది నీతివంతమైన పాలనలో ప్రజలకు అధికారులు తెలియపరచవల సిన విధానం. ఎవరు చట్టాన్ని పాటించడం లేదు...

మిగతా 2లో





## ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్!

### కుంభమేళాకు వెళ్లే దారిలో 350కి.మీ. నిలిచిన వాహనాలు



ప్రయాగ్‌రాజ్:ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాకు భక్తులు పోటెత్తడం వల్ల భారీ ఎత్తున వాహనాలు రోడ్లపై నిలిచిపోయాయి. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిద్దామని వచ్చిన లక్షలాది భక్తులు రహదారులపై చిక్కుకున్నారు. ఫలితంగా యూపీ పోలీసు యంత్రాంగం ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాల్లో రాకపోకలను నిలిపి వేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. 300 కిలోమీటర్ల మేర వాహన రాకపోకలకు అంతరాయం కలిగినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

మిగతా 2లో



## చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలి: స్పీకర్ అయ్యన్న

న్యూఢిల్లీ: అసెంబ్లీకి రాకుండా ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే ప్రభుత్వం, మంత్రులు అసెంబ్లీలో సమాధానం చెప్పాలని వైఎస్సార్సీపీ నేతలు అనడం వింతగా ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. దేశంలో ఎక్కడైనా ఇలాంటిది ఉందా అని ప్రశ్నించారు. ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసిన అనంతరం డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్‌పై పలు వ్యాఖ్యలు చేశారు.జగన్ చట్టాలపై అవగాహన ఉండే మాట్లాడుతున్నారా అని స్పీకర్ అయ్యన్న ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు ఇచ్చినంత సమయమే తనకూ కావాలని జగన్ అడుగుతున్నారని, ఏ రూల్ ప్రకారం జగన్‌కు ఆ అవకాశం ఇవ్వాలి, అసలు ఎందుకు ఇవ్వాలని నిలదీశారు. జగన్ ప్రతిపక్ష నేత కాదని, అంతే కాకుండా ఆ హోదాకు తగిన సంఖ్యా బలం వైఎస్సార్సీపీకి లేదనేది జగమెరిగిన సత్యమని అన్నారు. కానీ ఇదంతా జగన్‌కు తెలియకపోవడమే బాధాకరమని అన్నారు. చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు.

మిగతా 2లో



అమరావతిలో ఎస్ఎల్బీసీ సమావేశం



## వైసీపీ అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకర్లు సహకరించాలి

సీఎం చంద్రబాబు

### హాజరైన బ్యాంకర్లు, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- వైసీపీ అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకర్లు సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు ఎస్ఎల్బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని కోరారు. పీ4 పాలసీ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక భరోసా, ప్రాథమిక రంగానికి రుణాలు, డ్వాక్రా రుణాలు వంటి అంశాలను ప్రస్తావించారు.అలానే ముద్ర రుణాలు, పీఎం స్వనిధి, స్టాండప్ ఇండియా, టిడ్కో ఇళ్లు, రూరల్ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్ వర్క్ విస్తరణ సహా పలు అంశాలపై బ్యాంకర్లతో చర్చించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ముఖ్యంగా రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం పనిచేసేందుకు ప్రభుత్వంతో బ్యాంకులు చేయి కలపాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయని.. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోందని సీఎం వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదని.. అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలన్నారు. హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలని చంద్రబాబు కోరారు. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసిందని.. పీఎం సూర్య ఘర్ కింద ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ ఇవ్వడమే లక్ష్యమన్నారు.

## ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలి



-'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో పాల్గొన్న మోదీ
- పరీక్షల వేళ ఒత్తిడిని తట్టుకోవడంపై విద్యార్థులకు ప్రధాని సూచనలు

న్యూఢిల్లీ: ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉండి పరీక్షలకు సిద్ధం కావాలని ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై సరిగా దృష్టి పెట్టగలుగుతారని చెప్పారు. సోమవారం దిల్లీలోని సుందర్ నర్సరీలో ప్రధాని మోదీ "పరీక్షా పే చర్చ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు- సవాళ్లను ఎదుర్కోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సలహాలు ఇచ్చారు. అలాగే పరీక్షలపై విద్యార్థుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఒత్తిడి ఉన్నా పట్టించుకోకుండా స్వతహాగా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు మోదీ.

మిగతా 2లో

## త్రివేణి సంగమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ పుణ్యస్నానం

ప్రయాగ్‌రాజ్ :ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం అయిన మహా కుంభమేళాలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ పాల్గొన్నారు. సోమవారం ఉదయం త్రివేణి సంగమం వద్ద ఆమె పుణ్యస్నానం ఆచరించారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కుంభమేళాలో భద్రత కట్టుదిట్టం చేశారు.ప్రయాగ్‌రాజ్ చేరుకున్న రాష్ట్రపతికి ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వాగతం పలికారు. తర్వాత వారితో కలిసి ద్రౌపదీ ముర్మ బోటులో పర్యటించారు. మార్గమధ్యంలో వలస పక్షులకు ఆమె ఆహారం అందించారు. అనంతరం త్రివేణి సంగమం వద్దకు చేరుకుని, పుణ్యస్నానం ఆచరించి, పూజలు చేశారు.సోమవారం ఉదయమే ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మహా కుంభమేళాను సందర్శించి పవిత్ర స్నానం చేశారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యుల కూడా త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు.



మిగతా 2లో

ప్రజాభూమి

# త్రివేణి సంగమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పుణ్యస్నానం

మొదటిపేజీ తరువాయి

144 ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభమయ్యింది. భారత్‌తోపాటు విదేశాల నుంచి భారీసంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు. ఫిబ్రవరి 26 వరకు ఈ వేడుక జరగనుంది. ఇప్పటివరకు పలువురు రాజకీయ, సినీ, వ్యాపారరంగాలతోపాటు పలువురు ప్రముఖులు, సామాన్య పౌరులు కలిపి 44 కోట్ల మంది పుణ్యస్నానం ఆచరించారని యూపీ ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి.



# నీతి లేనిది ప్రజలకా.. అధికారులకా..?

మొదటిపేజీ తరువాయి

ఏమిటా చట్టం...ఎందుకు చట్టం చుట్టమైనది అంటే చాల రకాం ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ రాష్ట్రంలో పెద్ద కార్పొరేషన్ లలో విశాఖ తరువాత బెజవాడ కార్పొరేషన్ పెద్దది. ఇలాంటి కార్పొరేషన్ లో అవినీతి కొక్కులు పడి పట్టణ ప్రణాళిక విభాగంలో పడి అనుమతులు అన్న ఫైల్ లలో ఉన్న నీతిని మొత్తం తినేసి అవినీతి అన్నదానిని మాత్రమే మిగిల్చివేస్తున్నాయి ఈ పందికొక్కులు మిగిల్చిన అవినీతంతా దావణం లా వ్యాపించి ప్రజల జీవన ప్రమాణాలను దహించి వేస్తోంది. దీని వల్ల నీతి లేనిది ప్రజాలకా అధికారులకా...లేక ప్రజాస్వామ్య వ్యవస్థ కే నీతి లేకుండా పోతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఎందుకంటే ఈ పురపాలక శాఖలోని పట్టణ విభాగం అధికారులు వ్యవహరిస్తున్న తీరు అలా ఉంది. ముఖ్యంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో బిల్డింగ్ ల అనుమతుల విషయంలో అనుసరిస్తున్న విధానాలు అందరిని అచ్చర్య పరుస్తున్నాయి.గడియోక నీతి వార్డుకో నీతి నిర్మాణానికో నీతి అన్న రీతిలో ఉంటుంటే సంబంధిత అధికారుల చేష్టలు ఎలా ఉన్నాయో అర్ధమవుతుంది. ఇలా ఎందుకు అయ్యా అంటే అడుగడునా అవినీతి పెరిగిపోయి అక్రమ కట్టడాలు అమాంతం వెలుస్తున్నాయి.ఈ అక్రమ కట్టడాలు అనేవి సర్వ సాధారణంగా జరుగుతూనే ఉన్నాయి అనాధిగా .వీటిని ఆపేవాడే లేదని సంఘతి అందరికి తెలిసిందే.అయితే ఈ కట్టడాల వెనుక ఉన్న కథలే కొంత రోత పుట్టిస్తున్నాయి. ఇదేమినిన్న ఈరోజు కొత్తగా జరుగుతున్న అంశం కాకపోయినా కాలానుగుణంగా నగర విస్తీర్ణంలో ప్రస్తుతం కొత్త కొత్త కట్టడాలు జోరుగా సాగుతున్నాయి. కట్టడాలు కట్టుకోవడం తప్పు కాదు ఆ కట్టడాలు కట్టేవారు అనుమతుల కోసం సంర్పించే కాసులు కూడా తక్కువేమీ కాదు .కానీ చట్ట ప్రకారం నిర్మాణ దారున్ని అనుకరించేలా చేసేవారు లేక పోవడం దారుణం. ఒక వార్డులో ఏదయినా నిర్మాణం చేపట్టాలంటే ఆ వార్డు కార్పొరేటర్ కు కప్పం చెల్లించాలి. ఇక్కడే నుంచి అవినీతి మొదలవుతుంది. ఈ కార్పొరేటర్ స్థాయి ని బట్టి మొత్తం వ్యవహారం కుదుర్చుకుంటారు.కార్పొరేషన్ అధికారులకు యెంత కట్టడాల వెనుక కథ లు బైటికి రాకుండా సమాచారాన్ని ఆపడానికి ఎంత నాకింత నీకింత అని ఇలా ఒప్పందం కుదుర్చుకుంటారు.ఆ తరువాత అక్కడ కొన్ని వాయిస్ లు ఉన్నాయి. ఈ వాయిస్ లకు అక్కడ జరిగే నిర్మాణం లో అనుకున్నంత రాకపోతే సత్యం గుర్తుకు వస్తుంది. ఆశించి నంత వస్తే సత్యం అసత్యం... అసత్యం సత్యం అవుతుంది.ఈ సత్యా అసత్యాలలో ఏదయినా తేడా వస్తే వాయిస్లు వెంటనే లేస్తాయి.ఇక్కడ ఓ వింత ఏమిటంటే ఒక వాయిస్ వింటే పట్టణ ప్రణాళిక విభాగంలో వణుకు పుడుతుందని అందుకే ఆ వణుకు పోవాలంటే అక్షరాల లక్ష రూపాయిల మందు బిళ్ళ క్రమం తప్పకుండా ప్రతి నెల వేసి తీరాల్సిందే నన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చూడండి ఇది ఎంతటి జబ్బో పాపం.పురపాలక శాఖ ఎన్ని పిచికారీ చేసిన ఎన్ని పారిశుధ్య చర్యలు చేపట్టిన కార్పొరేషన్ ప్రజలు రోగాల బారిన పడుతూనే ఉంటారు.అలాంటి కార్పొరేషన్ లోని పట్టణ ప్రణాలిక విభాగానికి జీవిత కాలపు జబ్బు పట్టిందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయంటే ఈ అధికార వ్యవస్థను ఏమని ప్రశ్నించాలి.ఎందుకు ప్రశ్నించకూడదన్న ఆవేదన కార్పొరేషన్ ప్రజలనుంచి వినిపిస్తుంది. అర్ధరూపాయి కోసం అక్షర జ్ఞానం లేక జర్నలిజం లోకి చొరబడి దోచుకుంటున్న దొంగల ముఠా లతో దొబూచులాడుతూ దారితప్పిన వ్యవస్థ ను సరైన దారిలో ఉంచి కార్పొరేషన్ కు దండుగా నిలవాల్సిన అధికార వ్యవస్థ అడ్డదిడ్డంగా ఉంటుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# తక్షణమే జనగణన చేపట్టాలి :సోనియా గాంధీ

న్యూఢిల్లీ: వీలైనంత త్వరగా జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ డిమాండ్ చేశారు. జనగణన జరగకపోవడం వల్ల దేశంలో దాదాపు 14 కోట్ల మంది ప్రజలు జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రయోజనాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాజ్యసభలో జీరో అవర్‌లో సోనియా గాంధీ తొలిసారి మాట్లాడారు.స్వతంత్ర భారత దేశ చరిత్రలో మొదటిసారి పదేళ్లకు ఒకసారి చేపట్టే జనగణన నాలుగేళ్లు ఆలస్యం అయ్యిందని సోనియా గాంధీ తెలిపారు. "2021కల్లా జనగణన చేపట్టాల్సి ఉంది. కానీ ఇప్పటికీ జనగణన ఎప్పుడు జరుగుతుందో స్పష్టత లేదు. బడ్జెట్ కేటాయింపులు చూస్తే ఈ ఏడాది కూడా జనగణన జరగదని అర్థమవుతోంది.



జనగణన జరగకపోవడం వల్ల 14 కోట్ల మంది అర్హతగల భారతీయులు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద వారికి లభించాల్సిన ప్రయోజనాలను కోల్పోతున్నారు. జనగణనను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలి. అర్హులైన వారందరికీ జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ప్రయోజనాలు అందేలా చూడాలి. ఆహార భద్రత ఒక ప్రత్యేక హక్కు కాదు. ఇది ప్రాథమిక హక్కు" అని సోనియా గాంధీ వ్యాఖ్యానించారు.జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని 2013లో యూపీఏ సర్కార్ తీసుకొచ్చింది. ఈ చట్టం కింద గ్రామీణ ప్రాంత ప్రజలకు 75 శాతం, పట్టణ ప్రజలకు 50 శాతం వరకు సబ్సిడీతో ఆహార ధాన్యాలను అందించింది. 2011 జనాభా లెక్కల ప్రకారం లబ్దిదారులను దాదాపు 81.35 కోట్లుగా అంచనా వేసింది. ప్రస్తుతం ఆహార భద్రతా చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల ఆహార ధాన్యాలను ఉచితంగా అందిస్తోంది.

# చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్ పై దాడి పట్ల తీవ్రంగా స్పందించిన పవన్ కల్యాణ్

-చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్ పై దాడి

-ఖండించిన పవన్ కల్యాణ్

-రంగరాజన్ కు అండగా ఉండాలని జనసేన శ్రేణకుల నిర్దేశం



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై కొందరు వ్యక్తులు దాడి చేసిన ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో స్పందించారు. రంగరాజన్ పై ఒక మూక దాడి చేసిందనితెలిసితీవ్ర ఆవేదనకు గురయ్యానని వెల్లడించారు. రంగరాజన్ పై దాడి దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. ఇది ఒక వ్యక్తిపై కాదు... ధర్మ పరిరక్షణపై జరిగిన దాడిగా భావించాలని స్పష్టం చేశారు."కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మపరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు... పోరాటం చేస్తున్నారు. రామరాజ్యం సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్ పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటనేది పోలీసులు నిగ్గు తేల్చాలి. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఈ దాడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలి. సనాతన ధర్మ పరిరక్షణ కోసం రంగరాజన్ నాకు పలు విలువైన సూచనలు అందజేశారు. టెంపుల్ మూమెంట్ అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో తెలియజేశారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారు. రంగరాజన్ పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలి. చిలుకూరు వెళ్లి రంగరాజన్ ను పరామర్శించి, అండగా ఉంటామని ఆయనకు భరోసా ఇవ్వాలని జనసేన తెలంగాణ విభాగానికి దిశానిర్దేశం చేశాను" అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# మందస వైసిపి అధ్యక్షుడిగా జానకి




ప్రజాభూమి పలాస:

మందస మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా సీనియర్ నాయకులు దల్లి జానకి రెడ్డి నియమితులయ్యారు.ఈరోజు కాశీబుగ్గ ప్రగతి భవన్ లో జరిగిన సమావేశంలో మందస మండల వైసీపీ కార్యవర్గం, నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు ఈ సందర్భంగా మందస మండల వైసీపీ అధ్యక్షులుగా ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గారికి మందస మండలం వైసీపీ కార్యవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని జానకి రెడ్డి అన్నారు.మాజీ మండల అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు, జిల్లా సెక్రటరీ బత్తిన హెమేశ్వరరావు, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, మహిళా ప్రతినిధి బల్ల లీలా కుమారి, మాజీ ఎంపీపీ సవర కామేష్, మాజీ జడ్పీటీసీ అందాల శేషగిరి, మందస సర్పంచులు సంఘం అధ్యక్షులు సురేష్ పాణిగ్రహీ, వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ బోర్డ్ మెంబెర్ బత్తిన లక్ష్మణ్, సర్పంచులు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొని నూతన అధ్యక్షులను అభినందించారు.




# ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్!

మొదటిపేజీ తరువాయి

సుమారు 48 గంటలుగా ట్రాఫిక్‌లో చిక్కుకున్నామని, 50 కిలోమీటర్లు వెళ్లేందుకు దాదాపు 12 గంటల సమయం పడతుందని ఓ వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల రద్దీని నియంత్రించలేని కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను అధికారులు తాత్కాలికంగా మూసివేసినట్లు వదంతులు వెలువడ్డాయి. అయితే అవి అసత్య వార్తలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కొట్టిపారేశారు. ప్రయాగ్‌రాజ్‌లోని ఎనిమిది రైల్వేస్టేషన్లు సజావుగా నడుస్తున్నాయని స్పష్టం చేశారు. స్థానిక రైల్వే స్టేషన్ల నుంచి ఆదివారం 330 రైళ్లు బయలుదేరినట్లు వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోని కొన్ని జిల్లాల్లో ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే భక్తుల వాహనాల కారణంగా కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్‌జాం అయింది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ మరో రెండు రోజులు ప్రయాగ్‌రాజ్ యాత్ర వాయిదా వేసుకోవాలని కుంభమేళాకు వెళ్లే భక్తులకు విజ్ఞప్తి చేశారు.ప్రయాగ్‌రాజ్‌కు దారితీసే మార్గాల్లో భారీ ట్రాఫిక్‌జామ్ నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్ సర్కార్‌పై సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాహాకుంభ మేళా ఏర్పాట్లపై ప్రశ్నల వర్షం కురిపించారు. ట్రాఫిక్‌జాం కారణంగా రహదారులపై చిక్కుకున్న లక్షలాది మంది భక్తులు ఆకలి, దాహంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గంటగంటకు ట్రాఫిక్ రద్దీ పెరగుతుండడం వల్ల భక్తులు ఆహారం, విశ్రాంతి లేక నీరసించి పోతున్నారని పేర్కొన్నారు. సామాన్య భక్తులూ మనుషులే అనీ మానవతా దృక్పథంలో వాళ్లకీ అత్యవసర ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.ప్రయాగ్‌రాజ్ ప్రవేశం సమీపంలో నవాబగంజ్‌లో 30 కిలోమీటర్లు, గౌహానియాలో 16 కిలోమీటర్లు, వారణాసి మార్గంలో 12 నుంచి 15 కలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయినట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. విపరీతమైన రద్దీ కారణంగా రైలు ఇంజిన్‌లోకి కూడా ప్రయాణికులు ప్రవేశిస్తున్నారని, కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జాం కారణంగా జనజీవనం స్తంభించిందని మండిపడ్డారు. మహాకుంభమేళాలో ఇప్పటివరకు దాదాపు 44 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు.ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే జబల్‌పుర్-రేవా రహదారిపై దాదాపు 350 కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భారతదేశ చరిత్రలో ఇంతలా రోడ్లపై వాహనాలు నిలిచిపోవడం చాలా అరుదు. ఇప్పటికి ప్రపంచంలో అతిపెద్ద ట్రాఫిక్ జామ్ చైనా పేరిట ఉంది. చైనా రాజధాని బీజింగ్‌లో 2010లో 100 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దాదాపు 12 రోజుల పాటు ప్రజలు అప్పుడు ట్రాఫిక్‌లో ఇరుక్కున్నారు. ఇది గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి కూడా ఎక్కింది. 2012లో బ్రెజిల్‌లోని సావోల పాలోలో 300 కిలోమీటర్లు జామ్ అయిన ట్రాఫిక్‌లో వాహనదారులు 12-15 గంటలు చిక్కుకుపోయారు.

# మహామండలేశ్వర్ పదవి నుంచి వైదొలగిన మమతా కులకర్ణి



ఇటీవల కిన్నార్ అఖాడాలో చేరిన మమతా కులకర్ణి మహామండలేశ్వర్ గా నియామకం తీవ్ర విమర్శలు రావడంతో కీలక నిర్ణయం తీసుకున్న మమతా

బాలీవుడ్ నటి మమతా కులకర్ణి ఇటీవల కిన్నార్ అఖాడాలో చేరడం, ఆమెను మహామండలేశ్వర్ గా నియమించడం తెలిసిందే. అయితే ఇతర అఖాడాలు దీన్ని తప్పుబట్టాయి. పలువురు మత పెద్దలు ఈ పరిణామాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మమత నియామకం పట్ల కిన్నార్ అఖాడాలో సైతం భేదాభిప్రాయాలు వచ్చాయి. ముఖ్యంగా కిన్నార్ అఖాడా వ్యవస్థాపకుడు అజయ్ దాస్, ఆచార్య మహామండలేశ్వర్ లక్ష్మీనారాయణ త్రిపాఠి మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. దాంతో లక్ష్మీనారాయణ త్రిఫాఠిపై వేటు పడింది. ఈ నేపథ్యంలో, మమతా కులకర్ణి తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. మహామండలేశ్వర్ పదవి నుంచి వైదొలగుతున్నట్టు ప్రకటించారు. అయినప్పటికీ సాధ్విగానే కొనసాగుతానని స్పష్టం చేశారు. తన బాల్యం నుంచి ఆధ్యాత్మిక ప్రయాణం కొనసాగుతోందని తెలిపారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. మమతా కులకర్ణి గతంలో వేల కోట్ల డ్రగ్స్ కేసులోనూ చిక్కుకోవడం తెలిసిందే. పైగా, ఎలాంటి ఆధ్యాత్మిక నేపథ్యం లేకపోయినప్పటికీ, అఖాడాలో చేరిన వెంటనే మహామండలేశ్వర్ పదవిని పొందడం తీవ్ర విమర్శలకు దారితీసింది. రూ.10 కోట్లు చెల్లించి ఆ పదవిని అందుకున్నారంటూ ఆరోపణలు కూడా వినిపించాయి.

# ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలి

మొదటిపేజీ తరువాయి

క్రికెట్‌లో ఎంత ఒత్తిడి ఉన్నప్పటికీ బ్యాటర్ బాల్‌పై మాత్రమే దృష్టిపెట్టి సిక్స్, ఫోర్ ఎలా కొడతాడో అలాగే విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి చదువుపై దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. విద్యార్థులకు కుటుంబమే విశ్వవిద్యాలయం వంటిదని అన్నారు. అందరికీ 24 గంటల సమయమే ఉంటుందన్న ఆయన ఉన్న సమయాన్ని సరిగ్గా ఎలా ఉపయోగించుకోవాలో ప్రణాళిక రచించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎల్లప్పుడూ వర్తమానంపై దృష్టిపెట్టి ఏకాగ్రతతో చదువుకోవాలని కోరారు.అనారోగ్యకర ఆహారాలు నీరసింపజేస్తాయి. దినచర్య, అధ్యయన సమయం రూపొందించుకోవాలి. విద్యార్థులు విశ్రాంతికి తగిన సమయం కేటాయించాలి. నిద్ర, పోషకాహారం చాలా ముఖ్యం. అందరూ సూర్యోదయాన్ని ఆస్వాదించాలి. అస్వస్థతకు గురికాలేదంటే ఆరోగ్యంగా ఉన్నట్లు కాదు. ఆరోగ్యాన్ని సమతుల్యంగా ఉంచుకోవాలి. నిద్ర పూర్తిగా పడుతుందా లేదా? అది కూడా పోషణపై ఆధారపడి ఉంటుంది. చాలా మంది పరీక్షల సమయంలోనే నిద్ర బాగా వస్తుందని అంటారు. పోషణలో శరీర ఆరోగ్యం, ఫిట్‌నెస్ సాధించడంలో నిద్ర పాత్ర చాలా ఎక్కువ. ఇప్పుడు వైద్యశాస్త్రంలో దానిపై దృష్టి కేంద్రీకరించారు. ఒక రోగి వస్తే నిద్ర ఎలా ఉంది? ఎన్ని గంటలు పడుకుంటారు? వంటి అంశాలను అధ్యయనం చేస్తున్నారు. ఉదయాన్నే ఎండలో నిలబడడం అందరికీ అవసరం. శరీరంపై వీలైనంత ఎక్కువగా సూర్య కిరణాలు నేరుగా పడేలా రెండు నిమిషాలు, ఐదు నిమిషాలు, ఏడు నిమిషాలు ఎంత వీలైతే అంతగా పడేలా చూసుకోవాలి. అని మోడీ అన్నారు.

# చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలి: స్పీకర్ అయ్యన్న

మొదటిపేజీ తరువాయి

చట్టాలు, నిబంధనలు మార్చి జగన్‌కు సమయం ఇవ్వలేం కదా అని అయ్యన్న చురకలంటించారు.

అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవచ్చని స్పీకర్ అయ్యన్న తెలిపారు. ఫలానా కారణం వల్ల సభకు రాలేకపోతున్నానని స్పీకర్‌కు లేఖ ఇవ్వాల్సి ఉంటుందని, సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారని వివరించారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. వైఎస్సార్సీపీలో మిగతా ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం జగన్ ఇవ్వాలని, వారి వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకునే అవకాశం కల్పించాలని అన్నారు. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలను కోరారు. అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.



అక్టోబర్,



ప్రజాభూమి



## ముఖంపై యాసిడ్ పోస్తా :టీవీ 9 ఒరిజినల్ రిపోర్టర్ ని..

### నేను అడిగినంత ఇచ్చుకోకపోతే టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు

### బాధిత మహిళల ఫిర్యాదు పై కోరాడ శేషు పై కేసు నమోదు

విజయవాడ (ప్రజా భూమి)

కొండమీద.సుమారుగా కింద నుండి 100 మెట్లు పైన స్థలంలో ఓ మహిళ ఎంతో కష్టపడి 57 గజాల్లో ప్లాన్ పెట్టుకుని ఇంటి నీ నిర్మించుకుంటున్న సందర్భంలో, ఆ ఇంటి నిర్మాణం చేపట్టకూడదని టీవీ9 ఒరిజినల్ రిపోర్టర్ ని అంటూ నాకు డబ్బులు ఇవ్వాలంటూ కోరాడ శేషు అనే వ్యక్తి ఆ మహిళని బెదిరించాడు..

ఆ మహిళ కట్టుకుంటున్న ఇంటి పై స్పందన లో వీఎంసి అధికారులకు ఫిర్యాదులు చేసిన కోరాడ శేషు అనే టీవీ9 రిపోర్టర్, అంతటి తో ఆగకుండా విజయవాడ పశ్చిమ తాసిల్దార్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేశాడు..ఇదేమిటని ప్రశ్నించిన మహిళ పై కోరాడ శేషు ఆ మహిళను లేపేస్తానంటూ, చంపేస్తానంటూ మొఖంపై యాసిడ్ పోస్తాను అంటూ, ఆమెపై కోరాడ శేషు అతని భార్య దాడి చేయగా బాధిత మహిళ కొత్తపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యగా 62/2025 క్రైం నంబర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపేట పోలీసులు తెలిపారు. అయితే ఈ బాధితురాలి పై దుష్ప్రచారం వెనుక ఒక బైన్డోవర్ కేసులో ఉన్న వ్యక్తి ప్రమేయం ఉన్నట్లు...సదరు వైవీవ్యక్తి గతంలో ఇబ్రహీంపట్నం పట్నములోకూడా ఇలానే చేయగా కేసు నమోదు చేసారని మహిళ లపై సోషియల్ మీడియా లో కించ పరిచే వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత మహిళ ఆవేదన వ్యక్తంచేశారు.

## నాసిరకం బ్యాటరీ తో ఒకాయో ఎలక్ట్రికల్ వాహనం..

### కోర్టును ఆశ్రయించిన బాధితుడు శాంతారామ్




విజయవాడ లో శాంతారామ్ అనేన్యాయవాది20/07/2023 తేదీన బ్యాటరీ 2 వీలర్ ఒకాయా మోడల్ ఎఫ్ టు ఎఫ్ ఏపీ 40 ఎఫ్ 9030 ఎం గ్రీన్ కలర్ గల వాహనం 1,లక్ష 7వేల రూపాయలకు కొనుగోలు చేశారు, ఒకాయో ఎలక్ట్రికల్ వాహనం కొనుగోలు చేసే సమయంలో షోరూం వారు బ్యాటరీ రెండు సంవత్సరాలు వారంటీ ఉందని, మా వాహనం అన్ని వాహనాల కంటే మెరుగైన సేవలు పొందుతారని, న్యాయవాది శాంతారామ్, ని నమ్మించి వాహనం కొనుగోలు చేయించిన ఒకాయో కంపెనీ ఎలక్ట్రికల్ షోరూమ్ యాజమాన్యం. వాహనం కొనుగోలు చేసిన తర్వాత బ్యాటరీ కంప్లైంట్ రాగానే షోరూం వారికి ఫిర్యాదు చేయగా వారు సరిగ్గా స్పందించలేదు, అప్పటికే న్యాయవాది ఆ వాహనంతో అనేక ఇబ్బందులు పడుతూ ఎన్నో రకాలుగా వాహనాలను రోడ్లమీద నడిపించుకు తీసుకెళ్లటం తో కొంత అసహనాన్ని గురైన న్యాయవాది.ఇంతలో విజయవాడ స్వాతి రోడ్డు యమహా షోరూం పక్కన ఉన్న ఒకాయో ఎలక్ట్రికల్ షోరూమ్ అక్కడ నుండి తొలగించారు,ఆ షోరూం గుంటూరులో పెట్టారని విజయవాడలో తీసివేశారని తెలుసుకొని, గుంటూరులో ఉన్న ఒకాయో ఎలక్ట్రికల్ షోరూమ్ బ్రాంచ్ లో 8520071781 వినయ్ కి ఫోన్ చేయగా, వారు బ్యాటరీ కంప్లైంట్ వచ్చిందని, నా వాహనంతో నేను ఇబ్బంది పడుతున్నానని నా వాహనం బ్యాటరీ చార్జింగ్ నిలవడం లేదని శాంతారామ్, సమాచారం చేరవేగా, గుంటూరు షోరూం లో ఉన్న వినయ్, బ్యాటరీనీ విజయవాడ నుండి గుంటూరు లో ఉన్న ఒకాయో ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ కి తీసుకువస్తే అక్కడనుండి న్యూఢిల్లీ కంపెనీ వారికి పంపుతామని మీకు ఎలాంటి సర్వీసు మేము అందించలేమని గుంటూరులో ఉన్న ఒకాయో ఎలక్ట్రికల్ వాహన షోరూం వారు చేతులెత్తేయడంతో, న్యాయవాది శాంతారామ్ చట్టపరంగా ముందుకు వెళ్లేందుకు ఒకాయో ఎలక్ట్రికల్ వాహన కంపెనీ వారికి లీగల్ గా నోటీసులు పంపినట్లు ప్రముఖ న్యాయవాది కే.అనంత బాబు,ఈ సందర్భంగా తెలియజేశారు.దీనిపై షోరూమ్ ప్రతినిధిని వివరణ కోరేందుకు ప్రయత్నించగ అందుబాటులో లేకపోవడం గమనార్హం.

## వాసవి మాతకు వెండి ఆభరణాలు వితరణ

### - ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానం వాసవిమాతకు సోమవారం భక్తుడు వెండి ఆభరణాలు వితరణ చేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. మేడా వీరభద్రయ్య, సిద్దేశ్వరి దంపతుల జ్ఞాపకార్థం వీరి కుమారుడు మేడా చంద్రశేఖర్ 400 గ్రాముల వెండి ఆభరణాలు వితరణ చేశారు. అనంతరం రాయవరం సురేంద్ర మాట్లాడుతూ అమ్మవారికి రూ.140 వేలు విలువ చేసే వెండి అభయాలు, పాసాంకుశాలు విరాళంగా సమర్పించడం పట్ల అభినందించారు. వీరికి అమ్మవారి ప్రత్యేక దర్శనం చేయించి, తీర్థ ప్రసాదాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా మండలి, అవోపా సభ్యులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాల లో ప్రధానమంత్రి " పరీక్ష పేచర్చ "కార్యక్రమం..!

ప్రజాభూమి, చంద్రగిరి:



నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలోని స్థానిక శ్రీ పద్మావతి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న "పరీక్ష పే చర్చ" కార్యక్రమంలో భాగంగా సోమవారం తిరపతి జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంనుండిఏఎంఓ శివ శంకరయ్య మరియు ఏఎస్ఓ సారధి మరియు చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారులు లలిత కుమారి మరియు భాస్కర్ బాబుపాఠశాలలోని విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమంను వీక్షించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీ ఫైనల్ పరీక్షలను పర్యవేక్షించడం జరిగినది. అదేవిధంగా పాఠశాలలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను జిల్లా నోడల్ అధికారి శివ శంకరయ్య మరియు మండల నోడల్ అధికారి భాస్కర్ బాబు పర్యవేక్షించి సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగినది.అలాగే డాక్టర్ కుసుమ మరియు డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానానుసారం విద్యార్థుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం "జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం"లో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా విచ్చేసిన చంద్రగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేఖర్ బాబు మాట్లాడుతూ ఈ ఆల్బెంజోల్ టాబ్లెట్లను మండలంలోని అన్ని అంగన్వాడిలు , పాఠశాలలు మరియు కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తప్పనిసరిగా ఫిబ్రవరి 10 మరియు ఫిబ్రవరి 17వ తేదీలలో వేయించే బాధ్యత సంబంధిత ఆయా పరిధిలోని మెడికల్ సిబ్బంది మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుల బాధ్యతని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలికలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, పాఠశాలలోని ఉపాధ్యాయులు , వైద్య సిబ్బంది ఈశ్వరయ్య,వెంకటేశ్వరరావు ,వాసు,శ్యామల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ పూజలను జయప్రదం చేయండి

### -వైకాపా ఇన్చార్జి ను ఆహ్వానించిన కమిటీ ప్రతినిధులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని దండు రోడ్డు నిర్మాణం చేసిన 27 అడుగుల ఏక శిలా శ్రీ ఆంజినేయ స్వామి విగ్రహ ఏర్పాటు ప్రథమ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలకు హాజరు కావాలని ఆలయ కమిటీ నిర్వాహకులు వైసిపి నియోజక వర్గ ఇంచార్జ్ దీపిక వేణురెడ్డిని ఆహ్వానించారు. సోమవారం వైసిపి కార్యాలయంలో ఆమెకు వార్షికోత్సవ పూజల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు 13న గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ పూజా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక వార్డు కౌన్సిలర్ శివ, కౌన్సిలర్ మహేష్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు నారాయణస్వామి, గంగప్ప, రామాంజనేయరెడ్డి, సురేష్, రవి, మూర్తి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగులు.. మానసిక వికాసానికీ నిరోధకాలు

### - జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



నులి పురుగులు పిల్లలు, కిశోర బాలల్లో రక్తహీనత, పోషకాల లోపాలకు కారణమవుతాయని.. అందుకే అందరూ అల్బెండజోల్ మాత్రను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం నగరంలోని గవర్నర్‌పేట చుండూరు వెంకటరెడ్డి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో జరిగిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. అధికారులతో కలిసి చిన్నారులకు స్వయంగా అల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులి పురుగులు వల్ల వివిధ శారీరక సమస్యలతో పాటు మానసిక ఆరోగ్యం పరంగా కూడా సమస్యలు వస్తాయని, ఇది చదువుపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా ఈ సమస్యల బారినపడకుండా చూసుకోవచ్చున్నారు. సోమవారం 1-19 ఏళ్ల వయసు వారందరికీ అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశామని.. ఇంకా ఎవరైనా వివిధ కారణాల వల్ల మాత్ర తీసుకోకుండా ఉండిపోతే వారికి ఈ నెల 17వ తేదీన మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నులిపురుగుల నిర్మూలనతో పిల్లలకు ఆరోగ్య పరంగా బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. నులి పురుగుల నిర్మూలన ద్వారా రక్తహీనత రాకుండా ఆరోగ్యకర జీవనానికి అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. నులిపురుగుల సంక్రమణాన్ని తగ్గించేందుకు డీవార్మింగ్‌కు అదనంగా పాటించాల్సిన విషయాలను కూడా వివరించారు. శుభ్రమైన నీటిని తాగడం, చేతులను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవడం వంటివాటిని కలెక్టర్ లక్ష్మీశ తెలియజెప్పారు.డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని మాట్లాడుతూ ఏడాదికి రెండుసార్లు పిల్లలు, కిశోర బాలలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మాత్రల ప్రయోజనాలు ఏమిటనే విషయాన్ని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, విద్యాసంస్థల్లో గోడపత్రికల ద్వారా నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన కల్పించి.. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ తదితర విద్యార్థులకు నులి పురుగుల మాత్రలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని వివరించారు.

కార్యక్రమంలో డీఈవో యూవీ సుబ్బారావు, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం అధికారి, ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జ్ డా. మాధవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## పేదల బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్ఠ నిఘా..- అవకతవకలకు ఆస్కారం లేకుండా నిరంతర తనిఖీలు

### - ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు
### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే పేదల బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్ఠ నిఘా పెట్టడం జరిగిందని.. ఎక్కడా అవకతవకలకు ఆస్కారం లేకుండా ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

సోమవారం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో కలిసి భవానీపురంలో సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సీడబ్ల్యూసీ) గోదామును తనిఖీ చేశారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)లో పీడీఎస్ బియ్యం ఏమైనా కలిశాయా.. లేదా? నిర్దేశ ప్రమాణాల ప్రకారమే మిల్లులు సీఎంఆర్ కింద బియ్యం ఇస్తున్నాయా.. లేదా? అనేదాన్ని నిర్ధారించే రైస్ ఏజ్ టెస్ట్, నాణ్యతా పరీక్షల ప్రక్రియను పరిశీలించారు. సరకు నిల్వ పరిమాణాలతో పాటు రికార్డులను పరిశీలించారు. అనంతరం విజయవాడ అర్బన్ పరిధి సీతారాంపురంలోని నెం. 225 చౌక ధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైసెన్సు, ఆన్‌లైన్ ప్రకారం స్టాక్ వివరాలు, సరుకు నాణ్యతతో పాటు డీలరు సక్రమంగా రికార్డులు నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మిల్లులు సీఎంఆర్ కింద ఇచ్చే బియ్యంలో రీసైకిల్ చేసిన పీడీఎస్ బియ్యం కలిపేటటువంటి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని.. ప్రతి బఫర్ గోదామును ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్లు, ఎండీయూ ఆపరేటర్ల కార్యకలాపాలు తదితరాలను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. జిల్లాలోని 957 రేషన్ దుకాణాలను, ఏడు ఎంఎల్ఎస్ పాయింట్లలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టి, నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్లు ప్రతినెలా 20 దుకాణాలను తనిఖీ చేయాల్సిందేనని.. అదేవిధంగా తహసీల్దార్లు నెలకు అయిదు దుకాణాలను తనిఖీ చేయాలన్నారు. పౌర సరఫరాల డీఎం, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎంఎల్ఎస్ పాయింట్లను తనిఖీ చేయాలన్నారు. పేదల ఆహార భద్రతకు భరోసా కల్పించేలా అమలవుతున్న పీడీఎస్ బియ్యంలో ఒక్క గింజ పక్కదారి పట్టినా సహించేది లేదని.. ఉల్లంఘనలపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు. కలెక్టర్ వెంట పౌర సరఫరాల జిల్లా మేనేజర్ ఎం.శ్రీనివాసు, డీఎస్‌వో ఎ.పాపారావు తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీలో తెదేపా జెండా ఎగురేస్తాం: మొదటి వార్డు నుంచే బలోపేతానికి శ్రీకారం

### జగన్ పాలనలో కోట్లు ఖర్చు చేసిన అభివృద్ధి శూన్యం
### నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీ స్థానాన్ని తప్పకుండా కైవసం చేసు కుంటాం అని ఎన్నికల సమయానికి పార్టీని బలో పేతం చేయడానికి మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు నుంచే శ్రీకారం చుట్టామని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు పెద్ద రంగాపురంలో తూగుట్ల మధుసూదన్ రెడ్డి ,వెన్నపూస విష్ణు వర్ధన్ రెడ్డిలఆధ్వర్యంలో 30 కుటుంబా లు తెలుగుదేశం పార్టీలో చేరే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీటెక్ రవి హాజరై గ్రామంలోని వెన్నపూస విష్ణు వర్ధన్ రెడ్డి ఇంటి లో బీటెక్ రవి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా పాలనలో కోట్ల రూపాయల ఖర్చు చేసిన ఎక్కడా కూడా అభివృద్ధి పనులు జరగలేదని వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి జరిగిందని కానీ జగన్ పాలనలో ఏమాత్రం అభివృద్ధి చెంద లేదన్నారు. కేవలం కట్టిన వాటినే పగలగొట్టడం మళ్లీ కట్టడం ఇలా కోట్ల రూపాయలు జేబులునింపు కోవడానికే ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మున్సిపల్ ప్రాంతంలో ఎక్కడ చూసినా రోడ్లు, భూగర్భ డ్రైనే జ్, నీటి కొరతలు ఉన్నాయని, తెదేపా అధికారం లోకి వచ్చిన వెంటనే నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ వద్ద మరమ్మతులు చేసి ప్రజలకు త్రాగునీటి సరఫ రాకు ఆటంకం లేకుండా చేశామన్నారు. మేము చేసిన పనిని ముఖ్యమంత్రిగా ఉండి కూడా చేయలేక పోయాడు అని ఐదు సంవత్సరాలలో ఏమీ అభివృద్ధి చేయలేదని ప్రజలకు అర్థం అయిం ది అని అందుకే వైకాపాను నమ్మడం లేదు అని తెదేపా తోనే అభివృద్ధి సాధ్యం అని నమ్ముతున్నా రు అని అందుకే పార్టీలో చేరుతున్నాం న్నారు. అంతకుమునుపు బీటెక్ రవికి నాయకులు బాణా సంచాలు పేలుస్తూ ,డప్పుల వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు.

టీడీపీ లో 30 కుటుంబాలు చేరిక

పెద్దరంగాపురం గ్రామానికి చెందిన 30 కుటుంబా లకు చెందిన వారిని బీటెక్ రవి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వెన్నపూస విష్ణు వర్ధన్ రెడ్డి,వెన్నపూస ప్రతాప్ రెడ్డి,వెన్నపూస చిన్న ప్రతా ప్ రెడ్డి,గజ్జల అంకాల్ రెడ్డి,వెన్నపూస శివ రామి రెడ్డి, జల్లా మల్లేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామ్మోహన్ రెడ్డి, వెన్నపూస రామకృష్ణారెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి,వెన్నపూస శివకామేశ్వర్ రెడ్డి, జల్లా సాంబశివరెడ్డి ,వెలుతుర్ల రామాంజనేయులు, వెలుతుర్ల జగన్, వెన్నపూస చంద్రశేఖర్ రెడ్డి , వెన్నపూస చెన్నకేశవరెడ్డి, వెన్నపూస లక్ష్మిరెడ్డి, జల్లా చెన్న కృష్ణారెడ్డి, వెన్నపూస గంగాధర్ రెడ్డి, వెన్నపూస ప్రదీప్ రెడ్డి, బారెడ్డి చలమారెడ్డి, సింగం కమలాకర్ రెడ్డి , బొగ్గుల సంజీవరెడ్డి, సరితాలా అల్లిపీరా, చిలంకూర్ జాన్, వేణు, ఎస్ గౌస్, ఎస్ మధు, సోమశేఖర తదితర ముష్టై కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీటెక్ రవి జన్మదిన సందర్భం గా పార్టీ లోకి చేరడం ఆనందంగా ఉందని రానున్న ఎన్నికలలో పార్టీ కోసం పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేస్తామన్నారు .అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి ఇంటి లో ఆయన జన్మదిన కేకును బీటెక్ రవి కట్ చేసి కార్యకర్తలతో పుట్టినరోజు వేడుకలు జరుపు కున్నారు. అనంతరం గ్రామంలోని అంకాలమ్మ తల్లి దేవస్థానం లో బీటెక్ రవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు శాలువాకప్పి ఆశీర్వదించారు. ఈ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గజ్జల అంకాల్ రెడ్డి, అంకిరెడ్డి, హరినాథ్ రెడ్డి, కార్యక్రమంలో నాయకు లు, అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి, మబ్బు చింతలపల్లి శ్రీనాథ్ రెడ్డి, ఉల్లి మెల్ల గ్రామానికి చెందిన



## ఎన్టీఆర్ సర్కిల్ లో బిటెక్ రవి జన్మదిన వేడుకలు

### - టిడిపి శ్రేణుల మధ్య కేక్ కటింగ్

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లో టిడిపి పులివెందుల ఇంఛార్జి బిటెక్ రవి జన్మదిన వేడుకలను సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. టిడిపి శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తమ అభిమాన నాయకుడు బిటెక్ రవి జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని, ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, నాయకులు ప్రసాద్ రెడ్డి, నాగభూషణం, వేమాకుమార్, యాసిన్, శివ, పవన్, దినేష్, కొండయ్య, సురేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## సి.పి రెడ్డి నగర్ వాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

### - ఏపీఆర్సిఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల


ప్రజాభూమి, రంగంపేట

తమకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ రంగంపేట మండలం సింగంపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రజలు ధర్నా నిర్వహించారు. సీ.పీ రెడ్డి నగర్ కాలనీలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పాల్గొని మాట్లాడారు. సీపీ రెడ్డి నగర వాసుల సమస్యలపై చర్చించి , దసల వారి పోరాటానికి పిలుపునిచ్చారు.అనంతరం గ్రామ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ గత 25 ఏళ్ళుగా సింగంపల్లి గ్రామంలో 15 ఎకరాల సీలింగ్ భూములు ఇళ్ళు లేని పేద ప్రజలు పాకలు వేసుకుని ఆ కాలనీకి సి.పి రెడ్డి నగర్ అన్న పేరు పెట్టుకుని జీవిస్తున్నారన్నారు. ఆ కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, వ్యక్తిగత మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించి, పక్కా ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు దేశెట్టి సురేష్, చెక్క సత్తిబాబు, వి.సత్తిబాబు,రాయుడు కన్నబాబు, లక్ష్మి, ముమరాంబి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి





## శ్రీ సంతాన లక్ష్మి అవతారంలో శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు

ప్రజా భూమి భీమవరం

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శ్రీ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు శ్రీ సంతానలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు..

## విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఎదగాలి

### ఐటిడిఎ పిఒ కె.రాములు నాయక్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతంగా ఎదగాలని కోటరామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్ అన్నారు. రాజానగరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో సోమవారం జరిగిన నేషనల్ డివార్మింగ్ డే కార్యక్రమానికి పి ఓ హాజరయ్యారు. విద్యార్థినులకు “ఆల్బెండొజాల్’ డి వార్మింగ్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఓ రాములు నాయక్ మాట్లాడుతూ తినే కొన్ని రకాల ఆహారం ద్వారా, కొన్ని అపరిశుభ్ర అలవాట్ల వల్ల కడుపులో నులి పురుగులు చేరే అవకాశం ఉందని, వీటి వలన ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుని, మంచి అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి యొక్క పరిశుభ్రత, ఆరోగ్యంపై ఉపాధ్యాయుల, తల్లిదండ్రులఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బొండు పొగాకు వల్ల రైతులకు తీవ్రనష్టమేనా?

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





ఆరుగాలం రైతులు పండించిన లంక పొగాకు పంట చేతికి రాకముందే అదే రైతు మిగిలిచ్చిన బొండు పోగాకు మాత్రం కొనుగోలుదారులు విక్రయ దారులు తీసుకొని అసలు పండించిన రైతుకు నష్టాలను మిగిల్చడానికి సిద్ధమయ్యారనీ కొందరు లంక పొగాకు రైతుల ఆందోళన చెందుతున్నారు. అసలు ఈ బొండు పొగాకు ఎవరిది ?? పండించిన రైతుదా?? ఎరుకోవడానికి వదిలిన ప్రజలదా ??ఎవరి కష్టం ఎవరికి మేలు జరుగుతుంది??. గత ఏడాది తుఫాను ప్రభావం లో పొగాకు రైతులకు అనుకొని రీతిలో నష్టం మిగిల్చింది, ఇదే అదునుగా మిగిలిన ప్రతి పొగాకు ఒకే రేటు కొని బొండు పొగాకు కు అధిక గిట్టుబాటు ధరలు పలికాయి. ఈసారి కూడా అదే ధర పలుకుతుందేమో!! అని ముందుగా బొండు పొగాకు కొనడానికి కొనుగోలుదారులు సిద్ధమయ్యారు. ఒకే పంట ఉత్పత్తులు ఇలా వేరుగా కొనడం వలని రైతు పండించిన మేలు రఖం పొగాకు రైతులకు గిట్టుబాటు ధర తగ్గే అవకాశం లేకపోలేదని మార్కెట్ సిబ్బంది నుండి విశ్వానీయసమాచారం. మరి ఈ నేపథ్యంలో గతంలో లాగే ఈ సారి కూడా దళారుల కి బొండు పొగాకు అప్పజెప్పి రైతు నష్టపోతారా, లేదా పాకలపై వున పొగాకు అమ్మెవరకు ఆపుతారా వేచి చూడాలి.

## స్టేట్ బ్యాంక్ వారి స్కీమ్స్ పై కళాజాత

ప్రజాభూమి, వి.ఆర్.పురం




నాబార్డ్ వారి సౌజన్యంతో తుని రీజినల్ మేనేజర్ వారి ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో భాగంగా, రాజ మహేంద్రవరం విభూతి బ్రదర్స్ కళాజాత బృందం వారిచే మెజీషియన్ మ్యాజిక్ షో జానపద గీతాలు ఆశ బలరి కార్యక్రమాల ద్వారా రేఖపల్లి ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ గారి ఆధ్వర్యంలో సీతంపేట, రేఖపల్లి, విఆర్ పురం, రాజుపేట, సంతలో స్టేట్ బ్యాంక్ వారి స్కీమ్స్ పై కళాజాతను సోమవారం నిర్వహించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం, 436 ప్రధానమంత్రి సురక్ష, 20 రూపాయలు ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్, రెండు వేలకు 40 లక్షలు ఇన్సూరెన్స్, పిఎమ్ విశ్వకర్మ లోను స్వయం సిద్ధి పథకం, ఎన్పీఎస్ వాత్సల్య పథకం, బాలికా సుకన్య సమృద్ధి యోజన పథకం తదితర వాటిపై వివరించారు. అలాగే సైబర్ మోసాలతో ప్రజలు ఒకవేళ సైబర్ మోసాలకు గురైతే 1930 నెంబర్ కు కాల్ చేసి తక్షణమే జాగ్రత్త పొందగలరని కళాజాత కార్యక్రమం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో రేఖపల్లి ఎస్ బీ ఐ బ్యాంక్ మేనేజర్ చిన్నారెడ్డి, విఆర్ పురం సిఎస్పి శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిటెక్ రవి జన్మదిన వేడుకలు

### - రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు- అభిమానుల మధ్య భారీ కేక్ కటింగ్

ప్రజాభూమి, వేంపల్లె



తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే స్థానిక టిడిపి కార్యాలయం వద్ద రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. యువకులు రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం రామమునిరెడ్డి, షబ్బీర్ లు మాట్లాడుతూ నీతి, నిజాయితీతో కూడిన వ్యక్తిత్వంతో టిడిపి ఇంఛార్జి అశేషంగా అభిమానులను సంపాదించుకున్నారని, ఎల్లవేళలా పులివెందుల ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమమే పరమావధిగా ఆయన కృషి ఎనలేనిదన్నారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, నాయకులు బాలకృష్ణారెడ్డి, వేమాకుమార్, జబిబుల్లా, మహమ్మద్, నాగభూషణం, మడక శ్రీను, భాస్కర్, డక్కారమేష్, మాబుషరీఫ్, యాసిన్, ఈశ్వరయ్య, జగదీష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణలతో పిల్లల్లో సంపూర్ణ ఆరోగ్యం

### మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పిల్లల్లో నులిపురుగులను నివారించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఎదుగుతారని మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యం దేశసౌభాగ్యమని, సంపూర్ణ ఆరోగ్యం అందించడంలో వైద్య ఆరోగ్య కృషి అభినందనీయమని కొనియాడారు.నులి పురుగులు నివారిస్తే పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, పోషకాల వినియోగం పెంచుతుందన్నారు. ఇది విద్యభివృద్ధికి సహకరిస్తూ జ్ఞాపకశక్తి కతోధ్బడు తుందని తెలిపారు. ప్రజలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ శాఖల భాగస్వామ్యంతో 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామని జిల్లా ఇమ్మునై జేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## “అనంత”లో జాతీయ రహదారుల అభివృద్ధితో జిల్లా మహర్దశకు కృషి

### - అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము/ఢిల్లీ



జాతీయ రహదారుల అభివృద్ధిలో భాగంగా అనంతపురం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణంలో భాగస్వాములు అవుతామని, జిల్లా అభివృద్ధితో మహర్దశకు కృషి చేస్తామని అనంతపురము పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఢిల్లీలోని జాతీయ రహదారుల శాఖ చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ ను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ యాదవ్ తో ఎంపీ మాట్లాడుతూ, జిల్లాలో జాతీయ రహదారులను కలుపుతూ అనేక రహదారులను మరింత విస్తరిం చాలని, పట్టణాలు రోజురోజుకు అభివృద్ధి చెందుతు న్నాయని, వాటికి అనుగుణంగా జాతీయ రహదా రులను ఇంకా ఎక్కువగా విస్తరించాలని, అందుకోసం జిల్లాకు తగినంత నిధులు కేటాయిం చాలని కోరారు. ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రానికి దగ్గరగా ఉన్న డీ.హిరేహాల్ మండలంలో బ్రిడ్జ్ రీ మోడిఫికేషన్ చేసి బ్రిడ్జ్ అండర్ పాస్ ఏర్పాటు చేయాలని, అనంత పురము- తాడిపత్రి జాతీయ రహదారి, సింగనమల మండలం మీదుగా జాతీయ రహదారిపై పెద్ద చెరువు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మిం చాలని, తాడిపత్రి-బెంగళూరు వెళ్ళు జాతీయ రహ దారి, ఆలూరు కోన వద్ద సర్వీసు రోడ్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, అనంతపురం నగరంలో జాతీయ రహదారిని పడమర వైపు వచ్చినట్లు సిఫారసులు పంపాలని తెలియ జేశారు. ఇక, బళ్లారి నుంచి బొమ్మనహల్, కనేకల్లు క్రాస్ మీదుగా గుండ్లపల్లి క్రాస్ వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతపురం జిల్లా అభివృద్ధిలో భాగంగా ఒక వైపు కర్ణాటక, బెంగళూరు, మరోవైపు రాష్ట్ర రాజధానికి, ఇంకోవైపు చెన్నైకి జాతీయ రహదారులు ఉండడం వల్ల ఇతర జిల్లాలను కలుపుతూ, ఇతర రాష్ట్రాలను కలుపుతూ కావలసినన్ని జాతీయ రహదారులను అనుమతులు మంజూరు చేయాలని రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివా సులు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణతో కలసి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని జాతీయ రహదారుల చైర్మన్ కార్యాలయంలో కేంద్ర చైర్మన్‌కు అనంతపురము జిల్లాకు సంబం ధించిన రహదారులకు అనుమతులు ఇవ్వాలని, నిధులు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### -గుత్తేదారులు గడువులోగా పనులు పూర్తి చేయాలి

### -అభివృద్ధి పనుల పరిశీలనలో చైర్మన్ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల్లో పర్యవేక్షించే అధికారులు గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా పరిశీలన చేయాలని మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ అధికారులకు ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు తో కలిసి మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ఏడవ వార్డు ముక్కడి పేటలో జరుగుతున్న మురుగు కాలువ నిర్మాణ పనులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పనులు పర్యవేక్షిస్తున్న వర్క్ ఇన్స్ స్పెక్టర్ తో మురుగు కాలువ నిర్మాణానికి సిమెంటుతో పాటు ఇసుక ఎంత వాడారు, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుత్తేదారులతో ఎప్పటిలోగా నిర్మాణ పనులు పూర్తి చేస్తారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పురపాలక సంఘంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు నిబంధనల మేరకు పనులు జరిగే విధంగా పరిశీలన చేయాలన్నారు. పనులు చేపట్టే గుత్తేదారులు అనుకున్న గడువులోగా పనులు పూర్తి అయ్యే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో వార్డు కౌన్సిలర్ నాసిరాభాను, టిడిపి నాయకులతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## : మౌలిక సదుపాయాలు కల్పించండి

### -చైర్మెన్ కు విన్నవించిన వార్డు ప్రజలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని ముదిరెడ్డిపల్లి ప్రాంతంలోని 36, 37 వార్డుల్లో కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆ ప్రాంత ప్రజలు మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ను కోరారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ చైర్మెన్ చాంబర్ లో వార్డు ప్రజలు రమేష్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ ప్రాంతాల్లో రోడ్డు, మురుగు కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన చైర్మెన్ ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి వార్డుల్లో రోడ్డు, మురుగు కాలువలు వేయడానికి అంచనాలను సిద్ధం చేయడంతో పాటు త్వరతగితిన పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేస్తాం

### -గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గా భీమిరెడ్డి అంజనరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా శ్రీనివాస్

ప్రజాభూమి ,రాప్తాడు:





ఉద్యోగుల అభ్యున్నతికి కృషి చేస్తాం అని నూతనంగా ఎన్నికైన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ భీమిరెడ్డి అంజనరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ అన్నారు. సందర్భంగా సోమవారం వారు ఒక ప్రకటనలో తెలియజేస్తూ 9వ తేదీ ఆదివారం విజయవాడలో జరిగిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాల సమావేశం లో 26 గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాలు పాల్గొన్నాయి. సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి ఐక్య కార్యచరణ సమితిని ఏర్పాటు చేశారు. ఈ ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ గా డాక్టర్ భీమిరెడ్డి అంజనరెడ్డి ని ఎన్నుకొన్నారు. జిల్లాకు చెందిన మోపూరి శ్రీనివాసులు ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎంపికయ్యారు. ఈ వీరిద్దరూ అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలో విధులు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా సెక్రటరీ జనరల్ గా కూన వెంకట సత్యనారాయణ, ట్రెజరర్ గా మురళి బాబు, వైస్ చైర్మన్ గా మహాలక్ష్మి, మధులత, అరుణకుమారి ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుడి నాగరాజు, కిషోర్, మోపూరి శ్రీనివాసులు, పబ్లిసిటీ సెక్రటరీగా అశ్వర్థ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ భీమిరెడ్డి అంజన రెడ్డి మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెరమీదకి తీసుకొచ్చినటువంటి రేషనలైజేషన్ ప్రక్రియ కారణంగా ఉద్యోగులలో తీవ్ర ఆందోళన నెలకొని ఉందని, రేషనలైజేషన్ ప్రక్రియ జరిపే ముందు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాలతో చర్చించి క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని తరువాతే నిర్ణయం తీసుకోవాలని కోరారు. సచివాలయ ఉద్యోగులకు రావలసినటువంటి అరియర్స్, నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని, అందరికీ జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ వర్తింపచేయాలని కోరారు స్పష్టమైన జాబ్ చార్టును రూపొందించి ఆయా శాఖల నియంత్రణలో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, మాతృ శాఖల నియంత్రణలో పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయి, సచివాలయ వ్యవస్థలో ఉన్న ప్రతి శాఖకు సర్వీసు రూల్స్ వెంటనే రూపొందించి ఉద్యోగోన్నతి కల్పించాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు వెంటనే రాజకీయ ప్రమేయం లేకుండా, అక్రమాలకు తావు లేకుండా బదిలీల ప్రక్రియ చేపట్టాలి. అంతర్ జిల్లాల బదిలీలకు కూడా అవకాశం కల్పించాలి. ప్రతి జిల్లా మండలం గ్రామ స్థాయి వరకు ఐక్య కార్యాచరణ సమితి కమిటీలను నియమించి జేఏసీ బలోపేతానికి, ఉద్యోగుల అభ్యున్నతికి అందరు ఉద్యోగుల సహకారంతో కృషి చేస్తాం అని వారు తెలిపారు ఈ సందర్భంగా నూతన కమిటీని సన్మానించి అభినందనలు తెలియజేశారు .

## వ్యక్తి మృతిపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని చిన్న మార్కెట్ సమీపంలో ఉన్న కొల్లాపురమ్మ ఆలయం వద్ద నివాసముంటున్న వెంకటేష్ (60) మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం వెలుగు చూసింది. వెంకటేష్ తన గదిలో ఒక్కడే నివాసం ఉంటున్నాడు. తలుపులు వేసుకుని నిద్రపోయాడు. అయితే ఇతను ఎప్పుడు మృతి చెందాడు, ఎప్పటి నుంచి ఆ గదిలో ఉన్నాడు, అన్నది ఎవరికీ తెలియదు. గదిలో నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వచ్చి తలుపులు పగులగొట్టి చూస్తే మృతదేహం పడి ఉంది. మృతదేహంపై ఈగలు వాలిన దృశ్యం చూస్తుంటే మృతి చెంది సుమారు రెండు రోజులు గడిచినట్లు తెలుస్తోంది. వెంకటేష్ అనారోగ్యం కారణంగా మరణించి ఉంటాడని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల ఫిర్యాదు వేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మల్లాడి సత్యలింగం నాయికర్ 110వ వర్ధంతి వేడుకలు

### ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం,

### ఎం ఎస్ ఎన్ క్యాంపస్ కాకినాడ లో ఘనంగా నిర్వహణ

ప్రజాభూమి, కాకినాడ రూరల్



భారతీయ సమాజానికి వెలకట్టలేని సేవలు అందించిన మహోన్నత దాత,విద్యోద్యమ నిర్మాత మల్లాడి సత్యలింగం నాయికర్ 110వ వర్ధంతిని పురస్కరించుకుని, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. కమల కుమారి అధ్యక్షత వహించగా, ఎంఎస్ఎమ్ చారిటీస్ ట్రస్ట్ చైర్మన్ మల్లాడి కార్తిక్ నాయికర్ ముఖ్య అతిథిగా, కాకినాడ ఎమ్మెల్సీ, కర్రి పద్మశ్రీ గౌరవ అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎం.కమల కుమారి మాట్లాడుతూ,“మల్లాడి సత్యలింగ నాయికర్ జీవిత మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. సామాజిక సేవలో ఆయన చూపించిన విశిష్టమైన దారి, విద్యాభివృద్ధి , ఆలయాల నిర్మాణం, పేదల సంక్షేమానికి ఆయన అందించిన సహాయ సహకారాలు చారిత్రక ప్రాముఖ్యత కలిగినవి. నేటి తరానికి ఆయన సేవలను తెలియజేసే ఈ విధమైన కార్యక్రమాలు ఎంతో అవసరం” అని అభిప్రాయపడ్డారు.

ప్రధాన అతిథి మల్లాది కార్తిక్ నాయికర్ మాట్లాడుతూ, “నాయికర్ సమాజ సేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు యువత శ్రద్ధ చూపాలి. మా కుటుంబం తరపున విశ్వ విద్యాలయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ విధంగా ఆయన సేవలను గుర్తుంచడం చాలా సంతోషంగా ఉంది” అని పేర్కొన్నారు.గౌరవ అతిథిగా పాల్గొన్న కాకినాడ ఎమ్మెల్సీ పద్మశ్రీ మాట్లాడుతూ, “మల్లాది సత్యలింగ నాయికర్ జీవిత సాఫల్యం ధర్మం, దాతృత్వం, సేవా భావంతో కూడుకున్నది. నేటి యువత ఆయన ఆశయాలను అవగాహన చేసుకుని సమాజసేవలో ముందుండాలి. ఆయన వంటి మహనీయులను స్మరించుకుంటూ వారి సేవలను కొనసాగించేందుకు యువత ముందుకు రావాలి”అని అన్నారు.డీసీఎంఎస్ అధ్యాపకులు మనోజ్ దేవ మల్లాడి సత్యలింగ నాయికర్ ఆత్మీయ స్మృతులుగా నిలిచే సుమారు మూడు దశాబ్దాల క్రితం ఉన్న లైఫ్-సైజ్ పెయింటింగ్ పునరుద్ధరణ (%తీవర్‌శీతీఫ్‌ఆశీఅ%) ప్రక్రియను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ప్రశాంతి శ్రీ,కర్రిరామారావు, పి.విజయ్ కుమార్,డా.ఎం పోచయ్య,రాధామాధవి,మహమ్మద్ నదీమ్,డా శ్రీరామరాజు, డా నానిబాబు,డా స్టీఫెన్, సూరిబాబు విశ్వవిద్యాలయం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు, ఇతర గౌరవనీయులు పాల్గొని మల్లాడి సత్యలింగ నాయికర్ సేవలను స్మరించుకున్నారు.

ప్రజాభూమి
కాకినాడ

# అంగనవాడిలో నులిపురుగు మాత్రలు పంపిణీ

## పరిశీలికలుగా ఎంపీడీవో, సిడిపిఓ




ప్రజాభూమి గండేపల్లి.

జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమం లో భాగంగా సోమవారం గండేపల్లి మండలం తాళ్లూరు వన్ అంగన్వాడి సెంటర్ కు విచ్చేసి నులి పురుగు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాతి బుజ్జి మాట్లాడుతూ నులిపురుగు ఉండడం వలన పిల్లలు రక్తహీనత గురవుతారు అన్నారు. అందువలన పిల్లల తల్లిదండ్రులు ఆయా పిల్లలకు రక్తహీనత లోపం కలగకుండా జాగ్రత్తలు వహించి పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. ప్రభుత్వం సంవత్సరంలో రెండుసార్లు నులిపురుగు నిర్మూలన మాత్రలను పంపిణీ ఉచితంగా చేపడుతుందని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఐ సి డి ఎస్ సి డి పి ఓ పూర్ణిమా మాట్లాడుతూ పిల్లలకు పరిశుభ్రత పై అవగాహన కలిగించారు. ముఖ్యంగా చేతులు శుభ్రపరుచుకునే విధానాన్ని పిల్లలకు చేసి చూపించారు. ప్రతి ఒక్కరూ చేతి గోళ్ళను శుభ్రంగా తీసివేసి పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చూసుకోవాలన్నారు. అంగనవాడి పిల్లలకు ఆటపాటలతో అలరించారు. అనంతరం పిల్లలకు ఎంపీడీవో నాతి బుజ్జి, సిడిపిఓ పూర్ణిమ పిల్లలకు నులి పురుగు మాత్రలను పొడిగా చేసి నీళ్లు కలిపి స్వయంగా స్పూనుతో అందించారు. వారితోపాటు ఆరోగ్య సిబ్బంది ఉన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టే పోషకావాటికను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ నాగ పార్వతి , గ్రామ కార్యదర్శి షేక్ షకీల, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వంశీ, పంచాయతీ సిబ్బంది. అంగన్వాడీ కార్యకర్త వై ,వెంకట్ లక్ష్మి, ఆయా కర్రీ సత్యవతి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భాష్యం స్కూల్లో విద్యార్థి అదృశ్యం

## ఎట్టకేలకు చేదించిన పోలీసులు





ప్రజ భూమి తుని

తుని పట్నంలో భాష్యం స్కూల్ విద్యార్థి కిడ్నాప్ కలకలం రేపింది. ఉదయం 10 గంటలకు స్కూలుకు వెళ్లిన అగంతకులు బాబు పేరుతో బయట పిలిచి ఇంట్లో టానిక్ వేయాలని షాక్ చెప్పి వాచ్మెను భ్రమలో పెట్టి బాలుడుతో దుండగులు పరారయ్యారు. దీంతో బాబుకి క్యారేజ్ ఇచ్చేందుకు మధ్యాహ్నం వెళ్లిన తల్లిదండ్రులు విషయం తెలియడంతో కన్నీరు మున్నీరయ్యారు. పట్టణ పోలీసులు రంగ ప్రవేశం చేశారు. అయితే స్కూల్లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఇన్వెస్టిగేషన్కు సైతం కాస్త ఇబ్బంది ఎదురైంది. ఇంతలో నర్సీపట్నం నుంచి తుని వచ్చే రహదారిలో ఒక ఆటోలో బాబును గుర్తించారు. ఆ ఆటో ద్వారా తుని పట్టణానికి బాబు చేరుకోవడంతో కథ సుఖాంతమైంది. అయితే బాబుని ఎవరు కిడ్నాప్ చేశారు అసలు విషయం ఏమిటి అన్నది దర్యాప్తులో చెబుతామంటూ డి.ఎస్.పి శ్రీ హరి రాజు తెలిపారు.

# వెట్టి చాకిరీని నిర్మూలించాలి

## మండల న్యాయ సేవాధికారి సంస్థ పిలుపు






ప్రజా భూమి ప్రత్తిపాడు

సమాజంలో వెట్టి చాకిరి బానిసత్వానికి చిహ్నమని, వెట్టి చాకిరి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని"ప్రత్తిపాడు కోర్టు ప్యానెల్ అడ్వకేట్ బుగత శివ పిలుపునిచ్చారు .ఈ మేరకు ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో వెట్టి చాకిరీ నిర్మూలనపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రత్తిపాడుకోర్టు ప్యానెల్ అడ్వకేట్ బుగత శివ మాట్లాడుతూ "సమాజంలో వెట్టి చాకిరి నిర్మూలనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,వెట్టి చాకిరి బానిసత్వానికి చిహ్నమని ,నాగరిక సమాజంలో ఇటువంటి పనులు చేస్తే చట్ట ప్రకారం శిక్షలు ఉంటాయని ,గ్రామీణ ప్రాంతాల్లో అటువంటి వెట్టిచాకిరి కి పాల్పడినట్లయితే మండల న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని" ఆయన సూచించారు. అందరూ వెట్టి చాకిరి నిర్మూలనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు కోర్టు ప్యానల్ అడ్వకేట్ బుగత శివ ,పెదశంకర్లపూడి గ్రామ ప్రముఖులు సురేష్, తిరుపతిరావు, దళే నూకరాజు ,నాగేశ్వరరావు, కందుల పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా ట్రైనర్ యోగారత్న అవార్డు గ్రహీత

## వనం సత్యప్రియకి జాతీయ బంగారు నంది పురస్కారం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం హైదరాబాద్ త్యాగరాయ గానసభ నందు కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం కు చెందిన అంతర్జాతీయ యోగా ట్రైనర్ యోగారత్న అవార్డు గ్రహీత వనం సత్యప్రియకి తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవాసంస్థ, హైదరాబాద్ వారు గత 15 సంవత్సరాలు కాలంగా ఎటువంటి లాభాపేక్షా లేకుండా వీరు చేస్తున్న యోగా,సాంస్కృతిక,జానపద, సామాజిక సేవలను గుర్తించి జాతీయ బంగారు నంది పురస్కారం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డా రాజాబాబు (పాడుతా తీయగా ఫేమ్), డా మద్దిశెట్టి సామెలు, డా ఇ.వి.రత్నం (సిఇఒ), డా.జగదీశ్వరరావు (హైకోర్టు అడ్వకేట్ ఆఫ్ తెలంగాణ), డా.దాణాసి ఉషారాణి, డా డి.శ్రీనివాస్ (ఆయుర్వేద) తదితరులు పాల్గొన్నారు.

# మానవుడు కష్ట, సుఖాలను సమ భావంతో స్వీకరించాలి – పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం






కాకినాడ జిల్లా పిఠాపురం పట్నం శివ రైల్వే ఫ్లైఓవర్ పక్కన కొత్త ఆశ్రమంలో సోమవారము ఆశ్రమలో ప్రాంగణంలో పీఠాధిపతులు డాక్టర్ ఉమర్ ఆలీషా మాట్లాడుతూ. కష్ట సుఖాలను మానవుడు సమ భావంతో స్వీకరించాలని అలా చేసినపుడే అతడు జ్ఞానిగా రూపాంతరం చెందుతాడని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం 97వ వార్షిక జ్ఞాన మహాసభల్లో భాగంగా రెండవరోజు సోమవారం పిఠాపురం కాకినాడ ప్రధాన రహదారి నందుగల నూతన ఆశ్రమ ప్రాంగణంలో జరిగిన సభలో ఆలీషా భక్తులకు అనుగ్రహ భాషణ చేసారు. మానవుడు తన జీవన ప్రయాణంలో ఎదురయ్యే కష్ట, సుఖాలను సమన్వయ పరచుకుంటూ వాటిని ఏకత్వ భావనతో స్వీకరించాలని పేర్కొన్నారు. మానవునిలో మంచి చెడులను ప్రేరేపించేది మనసు అని అన్నారు. మనసులో భావాలను బట్టి మనిషి మనుగడ ఉంటుందని ఆలీషా తెలిపారు. మనసుద్వారా మంచి, చెడు, గుణ గణాల శక్తి మానవుడిపై ప్రభావం చూపిస్తుందని వెల్లడించారు. మానవుడు రాక్షసత్వం వీడి ఈశ్వరత్వం వైపు పయనించా లంటే ఆధ్యాత్మిక తత్వాన్ని గ్రహించాలని పేర్కొన్నారు. మానవత్వమే మతం, మానవత్వమే ఈశ్వరత్వం అనే స్థాయికి ప్రతిఒక్కరూ చేరుకోవాలని తెలిపారు. అనంతరం పీఠం రూపొందించిన వివిధ కరపత్రాలను, మరియు ఆధ్యాత్మిక గ్రంధాలను అతిధుల సమక్షంలో ఆలీషా సభలో ఆవిష్కరించారు. ముఖ్య అతిధి నిష్కామ ఫౌండేషన్ నిర్వాహకురాలు అరుణ వైరాగ్యం అనే అంశం గురించి సభలో ప్రసంగించారు. నిత్యము, అనిత్యములపై అవగాహన పెంచుకోవడమే వైరాగ్యమని అన్నారు. మానవుడు కోరికలు లేని స్థితికి చేరుకుంటే వైరాగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు, ఎ.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ ఆనందం యొక్క రహస్యాలను సభికులకు తెలియజేసారు. మానవుడు తన జీవితంలో శాశ్వతానందం పొందాలంటే సద్గురువును ఆశ్రయించి జ్ఞాన సాధన చేయాలని పేర్కొ న్నారు. పీఠం ఎన్.ఆర్.ఐ. సభ్యులు పేరూరి విజయరామ సుబ్బారావు కృత్రిమ మేధస్సు, ఆధ్యాత్మికత అనే అంశం (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) గురించి ప్రసంగించారు. నూతనంగా ఆవిష్కరించబడే ప్రతి అంశం మనిషి మంచి కోసమే అయినప్పటికీ కొంత మంది వ్యక్తులు చెడుకోసం కూడా ఉపయోగిస్తున్నారని భవిష్యత్ లో ఊహించని అద్భుతాలకు మూలమయ్యే ఈ కృత్రిమ మేధస్సును మానవుడు మంచిని పెంపొందించే ఆధ్యాత్మిక, తాత్విక జ్ఞానాన్ని పెంచుకోవడానికి ఉపయోగించుకోవాలని తెలి పారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సోదరులు, పంచాంగకర్త బాణాల దుర్గాప్రసాదా చార్యులు ఉమర్ ఆలీషాను గజమాలతో ఘనంగా సత్కరించారు. భవానీ పీఠం పీఠాధిపతి శివరామ కృష్ణ, షేక్ మహమ్మద్ ఇక్బాల్, డాక్టర్ డి.పద్మావతి, ఉమర్ ఆలీషా సాహితీ సమితి సభ్యుడు టి.సాయి వెంకన్నబాబు, ఎ.రాధాకృష్ణ, జి.రమణ, మదర్ ఇండియా ఇంటర్నేషనల్ అధ్యక్షుడు పిల్లి తిరుపతిరావు, కార్పొరేట్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ కాసుబాబు, మన ఊరు మన బాధ్యత అద్యక్షుడు కొండేపూడి శంకరరావు, యెగ్గిన నాగబాబు తదితరులు పీఠాధిపతిని దర్శించుకుని సభలో ప్రశంగించారు. తాత్విక బాలవికాస్ విద్యార్థిని సన్నిబోయిన తేజస్విని మహామంత్రం విశిష్టతను గురించి చేసిన ప్రసంగం సభికులను ఆకట్టుకుంది. సభలో నిర్వహించిన సంగీత విభావరిలో ఉమా ముకుంద బృందం ఆలపించిన కీర్తనలు సభికులను రంజింపచేసాయి. సభలో పాల్గొనడానికి దేశ, విదేశాల నుండి విచ్చేసిన సభ్యులకు ఆశ్రమం వద్ద ఉచిత భోజన మరియు బస్ సౌకర్యాలను వృద్ధులకు, దివ్యాంగులకు వీల్ చైర్ సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా 216 మంది నూతనంగా మంత్రోపదేశం పొందారు. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ సెంట్రల్ కమిటీ సభ్యులు, పింగళి ఆనంద్ కుమార్, ఎన్.టి.వి.వర్మ, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# పేరాబత్తుల నామినేషన్లకు తుని తమ్ముళ్ళు

## వాహన శ్రేణిని ప్రారంభించిన యనమల రాజేష్

ప్రజా భూమి తుని




ఉభయ గోదావరి ఉమ్మడి జిల్లాల నుంచి పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తన నామినేషన్లను అట్టహాసంగా దాఖలు చేసారు.ఉమ్మడి జిల్లాల నుంచి కూటమి నేతలు వెంట రాగా ఏలూరులో రాజశేఖర్ తన నామినేషన్ల పత్రాలను అధికారులకు అందజేశారు.అంతకు ముందు జయహో రాజశేరా నినాదాలు నడుమ నామినేషన్లు వేయడానికి స్వగృహం నుంచి బయల్దేరిన కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు తెలుగు దేశం,జనసేన,బీజేపీ నేతలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.రావులపాలెంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, టీడీపీ నేత ఆకుల రామకృష్ణ ఘన స్వాగతం పలికారు.సీనియర్ నేత యనమల రాజేష్ సారథ్యంలో తుని నుంచి నామినేషన్ల కార్యక్రమానికి ఏలూరుకు వచ్చిన సీనియర్ నాయకులు చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ, గాడి రాజబాబు,యనమల లక్ష్మణరావు మల్ల గణేష్, అంకంరెడ్డి రమేష్, వెలగా వెంకట కృష్ణారావు,అరిగెల నర్సింహమూర్తి , కుమ్మరి నాగేంద్ర,యనమల గోవిందరాజులు,బయలపూడిశ్రీ రామ్మూర్తి, అంకం రెడ్డి బుల్లి బాబు జనసేన నాయకులు బోనం చినబాబు, దండెం రామకృష్ణ,బొప్పన రాంబాబు ప్రభృతులు కూటమి అభ్యర్థి పేరాబత్తులకు ఘనస్వాగతం పలికారు.జగ్గంపేటనుంచి జ్యోతుల నెహ్రూ, నవీన్ కుమార్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు, ఉభయగోదావరి జిల్లాలకుచెందిన మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పేరాబత్తుల నామినేషన్లకార్యక్రమానికి హాజరైయ్యారు

# దొంగలు బాబోయ్ దొంగలు నగల షాపుల యజమానులరా జరా జాగ్రత్త....

**ఏలేశ్వరం పట్టణంలో దొంగలు పడ్డారు....**
**ఏలేశ్వరం పట్టణంలో పోలీసు గస్తీ పెంచండి సారూ..**
**సీసీ కెమెరాలు ఉన్న లాభం సున్న**
**బంగారం షాపులో 30 లక్షలు రూపాయలకు పైగా విలువ చేసే నగలు చోరీ**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






దొంగలు బాబోయ్ దొంగలు ఏలేశ్వరం పట్టణంలో దొంగలు పడ్డారు. పట్టణంలో ఉన్న జువెలరీ షాప్ ల వారు జార జాగ్రత్త. కనీవిని ఎరుగని రీతిలో పట్టణంలో ఎవరు ఊహించిన తీరులో పోలీస్ సీసీ కెమెరాలు దేగ కన్ను ని సైతం ఎందుకు పనికిరాని రీతిలో నగల షాపుల్లో భారీ ఎత్తున దొంగతనం జరగడం ఏలేశ్వరం మండలంలోని చర్చనీయం అయింది. నిత్యం రద్దీగా ఉండే బాలాజీ చౌక్ సెంటర్ నుంచి 80 అడుగుల లోగానే ఈ భారీ చోరీ జరగడం విశేషం. ఈ సంఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే ఈ విధంగా ఉంది.ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డు లోని బాలాజీ చౌక్ సమీపంలో సిద్ధానాద్ జ్యువెలర్స్ లో ఆదివారం రాత్రి షాపుకు వెనుక వైపు ఉన్న 9 అంగుళాల మాత్రమే మందం ఉన్న గొడను దొంగలు కటింగ్ మిషన్ తో కట్ చేసి లోపలకు చొరబడి చోరీకి చేసి దర్జాగా వెళ్లిపోయారు. ఏలేశ్వరం పట్టణం లో మహారాష్ట్రకు చెందిన జి. శివాజీ అనే వ్యక్తి గత 22 సంవత్సరాలుగా నివాసం ఉంటూ బంగారం వెండి వ్యాపారం నిర్వహిస్తున్నారు. అయితే ఆయన ఈ షాప్ ని గత సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన ఈ ప్రాంతానికి వచ్చి నూతన షాపును ఏర్పాటు చేసుకుని వ్యాపారం ప్రారంభించారు.గతం లో సిద్ధార్థ నా జ్యువెలరీస్ స్థానిక పోలీస్ స్టేషన్ కి సమీపంలో ఉండేది. అయితే ఈ షాప్ ని మెయిన్ రోడ్ లోకి తీసుకుని వచ్చి రెండు నెలలు పూర్తిగా కాకుండానే వరి చోరితో ఈ షాప్ యజమాని వీధిన పడ్డారు. షాపు యజమాని శివాజీ నిర్వహిస్తున్న సిద్ధ నాథ్ జువెలరీ షాప్ ని యధావిధిగా సోమవారం ఉదయం ఉదయం 9:30 గంటలకు షాపు తెరిచి చూడగా ఆ షాపుకు వెనుక భాగాన దొంగలు కన్నం వేసి షాపులో ఉన్న లాకర్లను తెరిచే ప్రయత్నం చేశారు. అయితే ఆ లాకర్లో చిన్న లాకర్ ఓపెన్ అయ్యి దానిలో ఉన్న 30 కేజీల వెండి నగలు వాటి విలువ సుమారు 25 లక్షల రూపాయలు ఉంటాయని, అలాగె 60 గ్రాముల బంగారు నగలు సుమారు 5 లక్షలు రూపాయలు విలువ గలవి ఉంటాయని అవి చోరీకి గురికాగా, పెద్ద లాకరు ఓపెన్ చేయడం వారికి సాధ్యం కాలేదు చెప్పారు . అంతే కాకుండా షాపులో ఏర్పాటు చేసిన అరమారల్లో సుమారు 20 వెండి గ్లాసులు,మరో కంచం తో పాటు లక్ష రూపాయలు విలువైన వస్తువులు దొంగలు దోచుకెళ్లారని షాప్ యజమాని ఆవేదన చెందుతూ తెలిపారు . షాపులో 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసానని అయితే వాటికి సంబంధించిన హర్ట్ డిస్క్ ను దొంగలు తస్కరించారన్నారు. తాను ఉదయం షాపు తెరిచి పూజ చేసుకునేందుకు వెళ్ళగా ఈ దొంగతనం జరిగినట్లు గుర్తించాలని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. తాను ఫిర్యాదు చేసిన కొద్దిసేపటికే ప్రత్తిపాడు సి.ఐ బి.సూర్య అప్పారావు, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, సంఘటన స్థలాన్ని చేరుకుని చోరీ జరిగిన విషయాలను షాపు యజమాని శివాజీ ని అడిగి తెలుసుకుని ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం క్లూస్ టీం ని కాకినాడ నుండి రప్పించి ఆధారాలు సేకరించారు.



అంతేకాక డాగ్స్ స్క్వాడ్ని కూడా రప్పించి సంఘటన స్థలానికి తీసుకుని వెళ్లి పరిశీలింప చేయగా షాప్ కి వెనుక భాగాన ఉన్న తిమ్మరాజు చెరువు ప్రధాన కాలువ వరకు వెళ్లి నీరు ఉండడం వల్ల అక్కడి నుండి వెనుతిరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనతో ఏలేశ్వరం పట్టణంలోని నగలు ఇతర వ్యాపారస్తులు ఉలిక్కిపడ్డారు. తమ వ్యాపార సంస్థలను పటిష్టపరుచు కునేందుకు చర్యలు చేపట్టారు. సినిమాలలో చూపించే విధంగా దొంగలు ఈ నేరంలో గోడలు కట్ చేసే పరికరాలను విద్యుత్తు ని వినియోగించి ధైర్యంగా దొంగతనానికి పాల్పడడం విశేషం. ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇలాంటి నేరం జరగడం ఇదే మొదటిసారి. ఈ దొంగతనం బాగా తెలిసిన వారే రెండు మూడుసార్లు రెక్కీ నిర్వహించి చేసినట్లుగా అనుమానిస్తున్నారు. అంతేకాక వీరికి సీలింగు చేసి వెళ్లిన వారితోపాటు ఫినిషింగ్ చేసిన వారు గాని లేక వారి గ్యాంగ్ లో ఉన్నవారు గానీ ఈ షాపు పునర్నిర్మాణం అనగా నూతనంగా ఏర్పాటు చేసేటప్పుడు తెలిసిన వారే చేసి ఉండొచ్చని ప్రజల అనుమానిస్తున్నారు. ఈ కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేపడితే దొంగలు త్వరగా దొరికిపోతారని ప్రజలు వ్యాపారస్తులు అనుమానిస్తున్నారు.



# పేకాట శిబిరం పై దాడి ఐదుగురుపై కేసు నమోదు....!

## గొల్లపాలె ఎస్ఐ మోహన్ కుమార్.

ప్రజాభూమి, కాజులూరు.



గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న శిబిరంపై గొల్లపాలెం పోలీసులు దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్ కుమార్ మండల కేంద్రమైన కాజులూరు గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం తన సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న శిబిరంపై దాడి చేశారు . ఈ దాడిలో 5 గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని 11,500 రూపాయలు నగదు సీజ్ చేసారు . దీంతో దాడిలో అదుపులో తీసుకున్న ఐదుగురుపై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై మోహన్ కుమార్ తెలియజేశారు . ఈ దాడిలో గొల్లపాలెం స్టేషన్ సిబ్బంది పిసి శేఖర్, హెచ్ సి లు శేషు, నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

# : తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

ప్రజా భూమి అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం ఇసుకపూడికి చెందిన పమ్మి వెంకటేశ్వరరావు గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యానికి గురైయ్యారు. కూతురు పద్మ అన్నీ తానై తండ్రికి ఎన్నో సపర్యలు చేసింది. ఆదివారం పరిస్థితి విషమించడంతో వెంకటేశ్వరరావు తుది శ్వాస విడిచారు. కొడుకు స్థానంలో తలకొరివి పెట్టింది. గతంలో తన తల్లికి ఆరోగ్యం సరిగా లేని సమయంలో కూడా తల్లికి అన్ని కార్యక్రమాలు కూతురే నిర్వహించిందని బంధువులు తెలిపారు.



ప్రజాభూమి రాజమహేంద్రవరం,

# వైసిపి నాయకులకు అభినందనలు




ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు గా నియమితులైన వంగా గిరిజా కుమారిని అదేవిధంగా రైతు విభాగం జిల్లా అధ్య క్షులుగా నియమితులైన జున్నూరి వెంకటేశ్వర రావును వైసిపికి చెందిన నాయకులు ఘనంగా సన్మానించారు. వైసిపిని బలోపేతం చేసి పార్టీకి పూర్వ వైభవాన్ని జిల్లాలో తీసుకు రావాలని నాయకులు సూచించారు. అభినందించిన వారిలో జడ్ పిటిసి గెడ్డం సంపదరావు వంటెద్దు వెంకన్న నాయుడు పినిపే జయరాజు కోటుం లోవరాజు ఓగురి విజయ కుమార్ వంటెద్దు ఉమ శీలం సూరిబాబు జనిపెల్ల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజ కుమారి జున్నూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతు వారి పై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించి న వారందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషిచేసి పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకు వస్తామని వారు అన్నారు.

# రక్త హీనత నివారణ పై అవగాహన



ప్రజాభూమి అమలాపురం

జాతీయ నుసుపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా సోమ వారం ఉప్పలగుప్తం లో కాలేజి హైస్కూల్ అంగన్ వాడీ విద్యా ర్థుల కురక్త హీనత రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై వైద్యాది కారులు అవగాహన కల్పించారు. నుసుపురుగు నివా రణకు ఆల్బండజల్ మాత్రలు వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ నాగార్జున విజయలక్ష్మి జి.కమల ఐ.చిట్టిబాబుఅంగన్ వాడీ సిబ్బంది ఆయా పాటశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రేడ్ 2 వీఆర్వోలకు డి డి ఓ గా తహసీల్దారుఉండాలి

## కాజులూరు తహసీల్దార్ ఠాగూర్ కు వినతిపత్రం అందుచేత.



ప్రజాభూమి,కాజులూరు.

గ్రామ సచివాలయంలో ఇప్పటి వరకూ పనిచేస్తున్న గ్రేడ్ 2 విఆర్వోలను డి డి ఓ గా మండల తహసీల్దార్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కాజులూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఠాగూర్ కు మండల విఆర్వోలు సంఘం ఆధ్వర్యంలో ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు సోమవారంరాష్ట్ర సంఘం పిలుపుమేరకు కాజులూరు మండల కమిటి వినతిపత్రం అందజేసిన అనంతరం స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాచవరపు ఈశ్వరరావు మాట్లాడుతూఆంధ్ర ప్రదేశ్ లో గ్రామ సచివాలయం నందు పనిచేయుచున్న గ్రామసచివాలయ ఉద్యోగులను మూడు కేటగిరులుగా గత ప్రభుత్వంలో విభజించుటజరిగిందని ఆలోచన శాస్త్రీయమైనదైనాసచివాలయం ఉద్యోగులను, టెక్నికల్ అసిస్టెంట్ లుగా గ్రామ రెవెన్యూ అధికారులను, ఎఎన్ఎంలు ,గ్రామ సర్వేయరు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, హార్ట్ కల్చర్అసిస్టెంట్, వెటనరీ అసిస్టెంట్ ,ఎనర్జీ అసిస్టెంట్ లను నిర్ధారించడం పట్ల సంతోషించతగ్గ విషయమైనప్పటికీగ్రామ రెవెన్యూ అధికారులలో గ్రేడు 2 లకు గ్రామపంచాయితి కార్యదర్శులు డిడిఓలు గా ఉండటంతో ప్రభుత్వం నిర్దేశించిన పనుల విషయంలో గ్రామ రెవెన్యూ అధికారులకు, పంచాయితి కార్యదర్శలకు చమపలు చోట్ల చాలా సందర్భాల్లో పలు వివాదలు జరుగు చున్నాయని ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళేందుకుఒక వినతిపత్రం అందజేశా మన్నారు.గ్రామ రెవెన్యూ అధికారులు అందరికి గ్రేడులను తొలగించి, అందరికి డిడిఓ గా స్థానిక తహసీల్దార్ ఉండేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం లో కోరడమైనదని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు నులుపురుగు మందులు పంపిణీ....!



ప్రజాభూమి, రామచంద్రపురం.

నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా రామచంద్ర పురం మండలం వెల్ల గ్రామ హై స్కూల్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని డాక్టర్ వి వి లక్ష్మీ ప్రసన్న విద్యార్థులతో ఆల్బెం డజోల్ మాత్రలు బ్రింగించారు. నులిపురుగుల వలన పిల్లలలో రక్తహీనత, ఆకలి ముందగించడం, కడుపునొప్పి వస్తుందని, వీటికి నివారణకు ఈ మాత్రలను అంగన్వాడి సెంటర్లలోనూ స్కూళ్లలోనూ కళాశాలలోనూ 1-19 సంవత్సరముల వయసుగల పిల్లలకు మ్రింగిస్తున్నామని తెలిపారు . జి కమల్ శేషు డివిజనల్ సూపర్వైజర్ మాట్లాడుతూ ద్రాక్షారామ పిహెచ్సి పరిధిలో 7813 పిల్లలకు గాను7489 పిల్లలకు మ్రింగించి 95%, వెల్ల పీహెచ్సీ పరిధిలో 2744 పిల్లలకు గాను 2596 పిల్లలకు మ్రింగించి 94% నమోదు జరిగిందని తెలిపారు. మిగిలిన పిల్లలకు ఈనెల 17వ తారీఖున మాప్అప్ గా అందిస్తామని తెలిపారు. రామచంద్రపురం పట్టణంలో 98% పిల్లలకు మ్రింగించారని తెలిపారు. కార్యక్ర మంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి వీరభద్ర రాజు , సూపర్వైజర్ లు కే శ్రీనివాస్, డి రాజేశ్వరి హెల్త్ అసిస్టెంట్ రవికుమార్ ఏఎన్ఎం విజయ్ కుమారి, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నులిపురుగులు నివారణ మందులు పంపిణీ



ప్రజాభూమి గోకవరం :

జాతీయ నూలు పురుగులు దినోత్సవం సందర్భంగా గోకవరం -కొత్తపల్లి పిహెచ్ సి పరిధిలో గ్రామాలలో మరియు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని, ఇప్పటికే అన్ని ప్రాంతాలకు, స్కూల్స్ కు మందులు పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ సునీల్ తెలిపారు . స్థానిక సంజీవయ్య నగర్ సాంఘిక సంక్షేమ హాస్టల్ నందు మెడికల్ క్యాంపులో ఆయన పాల్గొన్నార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకవరం మండలంలోని 14,658 మందికి ఈ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే హాస్టల్ లోని విద్యార్థులకు హ్యాండ్ వాష్ ఆవశ్యకత తెలిపి మాత్రలు వేసుకోడానికి ముందు అందరూ చేతులు పరిశు భ్రంగా కడుగుకోవాలన్నారు. ఈ కార్యక్రమం 10వ తేదీ మొదటి విడతగా మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని,17వ తేదీన మరలా రెండో విడత మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# చిన్నారుల లో నులిపురుగు నివారణతోనే ఆరోగ్యం

## కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



ప్రజాభూమి అమలాపురం

19 సంవత్సరాలు వయసు లోపు చిన్నారు ల్లో నులిపు రుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉం టుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిధిలోని వన్నె చింతల పూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో నులి పురుగుల నివారణ దినోత్సవం సంద ర్భంగా ఆల్బెం డజోల్ మాత్రలను పిల్లలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేసి చిన్నారుల చేత మ్రింగింప చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు లక్షల 4వేల 318 మంది చిన్నారులు ఉండ గా వీరి కొరకు 3,40,000 మాత్రలు సిద్ధం చేసినట్లు ఆయన వెల్లడించారు. డీ వార్మిం గ్ డే సందర్భంగా మధ్యా హ్న భోజన అనం తరం అరగంట తర్వాత 19 ఏళ్ళ లోపల వయసు ఉన్న వారందరికీ ఈ మాత్రలు పంపిణీ చేసి మ్రింగించే కార్యక్రమాన్ని ఏకకాలంలో అన్ని పాఠశాలల్లో చేపట్టాలని ఆదే శించారు. నులిపు రుగు లను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంద న్నారు . అంగన్వాడీలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు వైద్య సిబ్బంది ఏర్పాట్లు చేశా రన్నారు .కాచి వడబోసిన నీటిని తాగించాలనీ. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.. అప్పటికప్పుడు వండిన ఆహారాన్ని మాత్రమే పిల్లలకు వడ్డించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా వైద్యా రోగ్యాధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, డీఈవో షేక్ సలీం భాష, ఏడిఎం అండ్ హెచ్ ఓ భరత్ లక్ష్మి, ఫ్యామిలీ డాక్టర్ ఎం సుమలత, వైద్యురాలు లక్ష్మీప్రసన్న, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాన్ లెవి సిడిపిఓ విజయశ్రీ తది తరులు పాల్గొన్నారు.

# శివారు భూములకు నీటి ఎద్దడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్




పజాభూమి అమలాపురం,

శివారు భూములకు సాగునీటి ఎద్దడి తలెత్తకుండా కాలువలు, డ్రైన్లపై అవసరమైన చోట్ల క్రాస్ బండ్లు ఏర్పాటు చేసే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ అమలాపురం కలెక్టరేట్ నుంచి జిల్లాస్థాయి అధికారులతో కలిసి ..తాసిల్దారులు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, వివిధ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ రబీ సీజన్లో జిల్లాలో శివారు భూములకు సాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చోట్ల కాలువలు, డ్రెయిన్ల పై క్రాస్ బండ్లు ఏర్పాటు చేసే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఫిబ్రవరి 14 లోపు నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని.. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిష్కరించే అంశంపై నాలుగు పారామీటర్ల ఆధారంగా జిల్లాలకు ప్రతినెలా ర్యాంకులు ఇవ్వడం జరుగుతుం దన్నారు. ప్రతినెల ఎన్ని ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు.., స్వీకరించిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరిం చడం, నాణ్యతతో పరిష్కరించడం, ప్రజా ప్రతినిధులు ద్వారా వచ్చిన ఫిర్యాదులను ఎలా పరిష్కరిస్తున్నారు అనే అంశాలను పరిగణలోకి తీసుకొని పనితీరు ఆధారంగా ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతి నిధులు, విఐపిల నుంచి వచ్చే ఫిర్యాదులను సంబంధిత శాఖల జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో అందిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా 17 గ్రామాలలో నిర్వహిస్తున్న రీ సర్వేను ఫిబ్రవరి 20 లోపు పూర్తి చేయాలన్నారు. గతంలో సరిహద్దు రాళ్లపై ముద్రించిన చిత్రాలను చెరిపి వేసే ప్రక్రియకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు సంబంధిత ప్రక్రియను ఈనెల 20 లోపు పూర్తిచేయాలని తహసిల్దార్లు సర్వే అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 22 మండలాలలో ఆక్వా, ఆక్వాయేతర జోన్లలో ఉన్న చెరువులను రెవెన్యూ, మత్స్యశాఖ సంయుక్తంగా సర్వే నిర్వహించి ఆక్వా జోన్ మ్యాపులను ఈ నెల 20 లోపు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నూతనంగా నియోజకవర్గస్థాయి విజన్ ప్లాన్ రూపొందిం చాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత నియోజకవర్గ ప్రత్యేక అధికారి,ఐదు మంది సచివాలయ సిబ్బంది, ఒక ప్రత్యేక నిపుణులు కలిసి ప్రజా ప్రతినిధుల సలహాలు తీసుకొని 2047 విజన్ ప్లాన్ లోని పది సూత్రాలు ప్రతిబింబించేలా జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ఒక విజన్ ప్లాన్ ను రూపొందించాలన్నారు. జిల్లాలో ఎం ఎస్ ఎం ఈ సర్వేను ఫిబ్రవరి నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. ఉచిత ఇసుక విధానంలో భాగంగా జిల్లాలో ఎవరైనా మనుషులతో ఇసుకను తవ్వి తీసుకుపోవచ్చని.. ఇసుకను తరలించే టప్పుడు సంబంధిత సచివాలయంలో కూపన్లు రైజ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మట్టి తవ్వకాలకు ఎటువంటి తాత్కాలిక అనుమతులు ఇవ్వలేదని.. అక్రమంగా మట్టి తరలించకుండా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అయినవిల్లి లో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ ఉప కేంద్రానికి సంబంధించి రావులపాలెం, కొత్తపేట, అంబాజీపేట, అయినవిల్లి మండలాలలో ఏర్పాటు చేయాల్సిన 64 విద్యుత్ టవర్లను నిర్మించడానికి రైతులను ఒప్పించే దిశగా సంబంధిత తహసీల్దారులు కృషి చేయాలి అన్నారు. రైతు బజార్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి, అమలాపురం కొత్తపేట రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అధికారులు కే మాధవి,పి శ్రీకర్, డి అఖిల, పిడి డిఆర్డిఏ డాక్టర్ శివ శంకర ప్రసాద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక సమస్యలపై బీసీవై పార్టీ పోరాటం....!

రామచంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జి బర్ల.
నియోజకవర్గ యాదవ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు.
అధ్యక్షులుగా దాసరి శ్రీనినాసరావు.
ఉపాధ్యక్షులుగా కానుబోయిన వీరబాబు.




ప్రజాభూమి, రామచంద్రపురం.

రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రజా వ్యతిరేక సమస్యలపై నిత్యం పోరాటం చేయనున్నట్టు రామచంద్ర పురం నియోజకవర్గ బీసీవై పార్టీ ఇంచార్జి బర్ల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన నియోజకవర్గం యాదవ సంఘ నూతన కార్యవర్గం ఏర్పాటు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక మీదట తమ పార్టీ తరపున ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజావ్యతిరేక సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై పోరాటం చేయనున్నట్లు తెలిపారు.అలాగే విద్య, ఉద్యోగ ,వ్యాపార, రాజకీయ, పరంగా యాదవ కులానికి చెందిన ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఇన్చార్జి బర్ల శ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

శ్రీకృష్ణ యాదవ్ సంగం నూతన కార్యవర్గం ఏర్పాటు.

రామచంద్రపురం నియోజవర్గంలో శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గం రామచంద్రపురం సూర్యాపేట నందు నియోజకవర్గ సమావేశం ఏర్పాటు చేసారు . ఈసందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు .అదేవిధంగా మండల వారి కమిటీలు సైతం ఏర్పాటు చేయటం జరిగింది. రామచంద్రపురం నియోజవర్గం శ్రీకృష్ణ యాదవ్ సంఘం నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా దాసరి శ్రీనివాసరావు (రామచంద్రపురం) ఉపాధ్యక్షులుగా కానుబోన వీరబాబు (ఎర్ర పోతవరం) కార్యదర్శి గా ఆవల శీను. (ఆర్యవటం) జాయింట్ సెక్రటరీగా ఆమజాల శ్రీనివాస్ రావు (రామచంద్రపురం ) ట్రెజర్ గా గోవాల మణికంఠ (గొల్లపాలెం) కార్యవర్గ సభ్యులుగా మల్లిపూడి రామకృష్ణ ,(రామచంద్రపురం):పీతల శబరినాథ్ , (రామచంద్ర పురం) :వంటపాటి శివాజీ (కాజులూరు) మందాల వెంకటరమణా ( గొల్లపాలెం) కానుమేను శ్రీనివాసరావు (అంజూరు)పోలోతు శ్రీనివాసరావు (గంగవరం) ఎన్నుకున్నారు.కాగా రామచంద్ర పురం నియోజవర్గం ప్రెసిడెంట్ గా ఎన్నికైన దాసరి శ్రీనివాసరావు ఈసందర్భంగా మాట్లాడుతూ మన మందరం ఐక్యతతో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలియజేసారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఇన్చార్జ్ బర్ల శ్రీనివాస్ యాదవ్ శుభాకాంక్షలు తెలుపి అభినందించారు . ఈకార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ ఉప్పల ప్రవీణ్ ,మచర్ల వీర్రాజు, గోళ్ల శ్రీనివాసరావు, మట్టా సత్యనారాయణ, శివరామకృష్ణ ,నూని రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# అదనపు జిల్లా జడ్జి గా ఎమ్. శంకర్రావు. సాదరంగా స్వాగతం పలికిన న్యాయ వాదులు.



ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం 13 వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి గా ఎమ్. శంకర్రావు నియమితు లయ్యారు. ఈమేరకు సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా బాధ్యతలు తీసుకున్న గౌరవ ఎడిజె శంకర్రావు ని న్యాయవాదులు పరిచయం చేసుకున్నారు. ఎడిజే ఈ సందర్భంగా మాట్లాడుతూ బార్ అండ్ బెంచ్ మధ్య సత్ సంబంధాలు కలిగి వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. నాగేశ్వరరావు నాయక్, ఎడిషనల్ పి.పి. ఎం. వి. ఎస్. ఎస్. ప్రకాష్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామ తులసి, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, సాయిప్రసాద్ వాడ్రేవు, ఉపాధ్యక్షులు డి.ఎస్.ఎస్. శర్మ, పలివెల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి చిన్నం వీర్రెడ్డి, మహిళా న్యాయవాదుల ప్రతినిధి కె. సత్యవాణి, జూనియర్స్ ప్రతినిధి పిల్లా పృథ్వీ, తదితర సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ నాట్య కళలకు ప్రోత్సాహం అందిస్తాను..

## రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు

## నాట్య కళాతరంగిణి - 5 నృత్యోత్సవం కార్యక్రమానికి 130,000 రూపాయ సహాయం





ప్రజాభూమి గోకవరం

గాయత్రి నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం అనం కళాకేంద్రంలో ఆదివారం రాత్రి జరిగిన నాట్య కళాతరంగిణి-5 నృత్యోత్సవం కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. తొలిత ఆయనకు నిర్వాహకులు, విద్యార్థులు పూలమాలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. నాట్య కళాతరంగిణి -5 నృత్యోత్సవం కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 130,000 (లక్షా ముప్పై వేలు రూపాయలు ) ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సాంప్రదాయ నాట్య కళలకు ప్రోత్సాహం అందిస్తానన్నారు. రాజమహేంద్రవరం కళాకారులకు పెట్టింది పేరన్నారు. సాంప్రదాయా నృత్యలను ప్రోత్సహించాలనే సంకల్పంతో గోకవరం గ్రామంలో కళాభారతి అనే డాన్స్ కళాశాలను నిర్వహిస్తూ, అతి తక్కువ ఫీజులతో విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందన్నారు. తల్లి,దండ్రులు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, వారు ఏం కావాలనుకుంటున్నారో ఆ విధంగా తయారు చేయాలని సూచించారు. ముందు, ముందు గాయత్రి నృత్య కళానికేతన్ నిర్వాహకులతో కలిసి నడుస్తూ నాట్య కళలపై మక్కువ, ప్రతిభ ఉండి ఆర్థిక పరిస్థితుల వల్ల డ్యాన్సులు నేర్చుకోలేకపోతున్నా పేద విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ, కట్టా కళ్యాణ్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, బీజేపీ దళిత యువత తదితరులు పాల్గొన్నారు..

ప్రజాభూమి


## సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని జయప్రదం చేయండి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



బి. కోడూరు మండలం తంతెలపల్లె గ్రామంలో వెలిసిన శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం నందు మాగ శుద్ధ పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం 9 గంటల నుండి సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ఉంటుందని ఆలయ అర్చకులు అమర్నాథ్ శర్మ, కొండయ్యశర్మ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఉదయం 7 గంటలకు స్వామివారికి అభిషేకం 8 గంటల నుండి స్వామి వారి అలంకరణ, గణపతి పూజ, నవగ్రహ పూజలు ఉంటాయన్నారు. ఉదయం 9 గంటల నుండి సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం మరియు రాత్రికి అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. రాత్రి 7 గంటలకు శ్రీ సీతారామ ఆంజనేయ కోలాట బృందంచే కోలాటం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని భక్తాదులు జయప్రదం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.

## నులిపురుగుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

### - తాళ్లపల్లి పిహెచ్సి హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా

ప్రజాభూమి, వేంపల్లె



నులిపురుగుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని తాళ్లపల్లి పిహెచ్సి హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా సూచించారు. సోమవారం స్థానిక ఏపి మైనారిటీ గురుకుల పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న అల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే ఆమె మాట్లాడుతూ అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా నులిపురుగులను నిర్మూలించవచ్చన్నారు. 1-2 ఏళ్ల లోపు పిల్లలకు సగం మాత్రను పొడిచేసి నీటిలో కలిపి వేయాలన్నారు. 2-3 ఏళ్ల పిల్లలకు పూర్తి మాత్రను పొడిచేసి నీటిలో కలిపి వేయాలన్నారు. అలాగే 3-19 ఏళ్ల పిల్లలు పూర్తి మాత్రను నమిలినంతరం నీరు త్రాగాలన్నారు. నులిపురుగుల బారిన పడకుండా ఉండేందుకు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. కూరగాయలు, పండ్లు శుభ్రమైన నీటితో కడగాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుగుణమ్మ, స్టాఫ్ నర్సు అరుణ, ఏఎన్ఎం నాగస్వర్ణ, ఆశాలు పాల్గొన్నారు.

## ఎక్కడ చిరుతపులి జాడలు కనిపించలేదు: రైతులు అప్రమత్తంగా ఉండాలి

### ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాల కృష్ణయ్య



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నియోజకవర్గంలోని రామాపురం, బలపనూరు తదితర గ్రామాల నుంచి చిరుతపులి సంచరిస్తున్నట్లు ఫోన్లు వచ్చాయని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాలకృష్ణయ్య అన్నారు. చిరుత పులి జాడలు కోసం సోమవారం పంట పొలాలలో అడుగుల జాడల కోసం వెతుకుతున్నట్లు ఆయన తెలిపారు. రాత్రి కొంతమంది రైతులు చిరుతలు కనిపించినట్టు ఫోన్ చేయడం జరిగిందన్నారు. అయితే ఇప్పటివరకు అలాంటి జాడలు కనిపించ లేదన్నారు. ఒకవేళ జాడలు కనిపిస్తే వాటిని పై అధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అయితే రైతులు పంట పొలాలకు వెళ్లేటప్పుడు ప్రభుత్వంగా ఉండాలన్నారు. పొలాల కు వెళ్లేటప్పుడు చేతిలో కర్రను పట్టుకొని వెళ్లాలన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి


ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గంలోని లబ్ధిదారులకు పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) 14,61,1,000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో లబ్ధిదారులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో పలు ఆసుపత్రుల లో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమన్నారు. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించు కుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబా లకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో రిలీఫ్ ఇస్తుందన్నారు. ఎంతోమందికిఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు.

## అడవులకు నిప్పు.. గ్రామాలకు క్రూర మృగాలతో ముప్పు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండల పరిధిలోని కొండలకు నిప్పు పెట్టడంతో వన్యప్రాణులు, క్రూర మృగాలు భయ పడి జనారణ్యంలోకి వస్తున్నాయి అని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అలాగే అడవులకు నిప్పు పెట్టడంతో ప్రకృతికి ముప్పుగా మారుతోంది. దీంతో పాడి రైతులు పశువుల మేతకు ఇబ్బందులు పడు తున్నారు. అడవులలో పచ్చదనం అంతరించిపో వడంతో పులులు, చిరుత పులులు గ్రామాల బాట పట్టాయని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కొండలకు నిప్పు పెట్టడంతో పెద్ద పెద్ద వృక్షాలు కూడా అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఈ చెట్లు అగ్నికి ఆహుతి అవడంతో వర్షాలు కూడా పడే సూచనలు తక్కువైపోతున్నాయని రైతులంటు న్నారు. క్రూర మృగాలు, విష సర్పాలు గ్రామాలలో కి ప్రాణభయంతో వస్తున్నాయి. ఆకతాయిలు అడవికి నిప్పు పెట్టడంతో చిన్నచిన్న జంతువులు అగ్నికి ఆహుతి మరి కొన్ని పక్షులు కూడా అగ్నికి ఆహుతి అయిపోతున్నాయి.సంబంధిత అటవీ అధికారులు వన్యప్రాణులను కాపాడేందుకు ఆకతాయిలు అడవులకు నిప్పు పెట్టకుండా చూడాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మంటలు చిన్నగా వ్యాపించినప్పుడే వాటిని ఆర్పేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## లింగాల హైస్కూలు పదవతరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి వితరణ

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) జన్మదిన సందర్భంగా లోపట్నుతల గ్రామ తెలుగు దేశంపార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, మిత్రబృందం లింగాల హైస్కూల్లో పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు 45 మందికి పరీక్ష విద్యాసామాగ్రిని లింగాల మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి దేవిరెడ్డి సంజీవరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. నిరుపేద విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందించిన సుధాకర్ రెడ్డి వారి మిత్రులకు ప్రధానోపాధ్యాయులు ఎస్.ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బీటెక్ రవి జన్మదిన కేకును దేవి రెడ్డి సంజీవరెడ్డి కట్ చేసి వారికి పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఇంటేపల్లె విశ్వనాథరెడ్డి, లింగాల గ్రామ నాయకులు తిరుపాల్ రెడ్డి, రామదాసు తదితరులు పాల్గొన్నారు

## అభిమానుల కోలాహలం మధ్య బిటెక్ రవి జన్మదిన వేడుకలు

### పలు సేవా కార్యక్రమాలు

### టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసిన బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ రవీంద్ర నాథ్ రెడ్డి (బీటెక్ రవి) జన్మదిన పురస్కరించుకుని పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం అభిమానుల, నాయకుల, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకును ఆయనకట్ చేసి కేకును వారికి తినిపించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలను ఇంత గొప్పగా నాయకులు కార్యకర్తలు, అభిమానులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే పలు సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయం అన్నారు. అనంతరం ఆయనను కార్యకర్తలు నాయకులు పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మరి కొన్నిచోట్ల అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవాల యాలలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్ర మంలో రఘునాథ్ రెడ్డి, దేవిరెడ్డి సంజీవరెడ్డి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత ధ్వజ శిఖర కలశ విగ్రహ ప్రతిష్ట

### కార్యక్రమంలో ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల గ్రామంలో బాల రామస్వామి దేవస్థానము నందు శ్రీ శ్రీ శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత ధ్వజ శిఖర కలశ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలోపాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, నియోజకవర్గ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డితో కలిసి నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ పంచాయతీ రాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, సర్పంచులు పీరయ్య, చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, పార్టీ సీనియర్ నాయకులు లాయర్ ప్రభాకర్, మాబు, కృష్ణారెడ్డి, పేరయ్య, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డిలు నిర్వాహకుల ఆహ్వాన మేరకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని, యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డిను ఆహ్వానించి అక్షింతలు చల్లి ఆశీర్వదించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

## ప్రతి రైతు ఐడి ఏర్పాటు చేసుకోవాలి: ఉద్యాన సహాయకులు బరకతుల్లా

ప్రజాభూమి పోరుమామిళ్ల:

శ్రీ అవధూత కాశినాయన మండలం వరికుంట్ల గ్రామ పంచాయతీలోని రైతులు ప్రతి ఒక్కరూ తమ భూమికి ఐడి నమోదు చేసుకోవాలని ఉద్యాన సహాయకులు బరకతుల్లా తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందు బాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం.

రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు: రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటా యించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబం ధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సి డీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగ పడు తుంది. భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, రాయితీ పై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యం పై రాయితీ, పంట రుణాలు, పెట్టుబడి సాయం.తదితర పథకాలు నేరుగా పొందే వీలు కలుగుతుంది. సత్వర పరిహారం అందుటకు ఉపయోగ పడుతుంది. నీటి పారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొంద వచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలోఉన్న వారికి వర్తిస్తుంది.

**నమోదు విధానం:**

రైతులు వారి ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్ భూమి రికార్డులు వివం ˊములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామం లో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది.అలాగే ప్రతి రైతు వారి భూమికి తప్పనిసరిగా ఆధార్ కార్డు లింక్ అయిఉండాలని తెలిపారు. రైతులకు ఏవైనా సందేహాలు ఉన్న యడల గ్రామ ఉద్యాన సహాయకులు బరకతుల్లా 701 3194142 ఫోన్ నెంబర్కు కాల్ చేయ వలసిందిగా ఆయన కోరారు.

## పలు సమస్యల పరిష్కారం కోసం కేంద్రమంత్రులకు వినతి పత్రాలు అందజేసిన వైసిపి ఎంపీలు

ప్రజాభూమి, పులివెందుల



కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి , తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి లు ఢిల్లీ లో సోమవారం కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కేంద్ర అణుశక్తి సహాయ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ లను సోమవారం వారుకలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నై- అహ్మదాబాద్ మధ్య నడిచే వారపు రైలు ( రైలు నంబర్ -22919/22920) రైల్వే ప్రయాణికుల ప్రయోజనార్థం చెన్నై నుండి అహ్మదాబాద్ కు వెళ్లే రైళ్లను కడప రైల్వే స్టేషన్లో తప్పకుండా ఆపేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం తిరుప తి నుండి షిరిడి నగరాలకు వారానికి ఒక్కసారి రైల్ సౌకర్యం ఉంది, అలాకాకుండా భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజు తిరుపతి నుండి షిరిడీ కి రైల్ ను ఏర్పాటు చేయాలి అని కోరారు.తదనంతరం కేంద్ర అణుశక్తి సహాయ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ ని కలిసి యు సి ఐ ఎల్ లో నెలకొన్న సమస్యల పై తన లేఖ ద్వారా తెలియచేసి వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు.

## రోగ నిరోధక శక్తిని పెంచుటలో ఆల్బెండజోల్ పాత్ర గొప్పది

### - ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యోగాంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె



కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, వైద్య సిబ్బంది సమక్షంలో నులిపురుగుల నివారణకు రోగ నిరోధక శక్తిని పెంచుటకు ఆల్బెండజోల్ మాత్రలు కీలక పాత్ర పోషిస్తాయని ప్రిన్సిపాల్ డాక్టర్ సి యోగాంజనేయులు తెలియచేశారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ ఎస్ నాగేంద్ర మాట్లాడుతూ పరిసరాల అపరిశుభ్రత, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన, ఆహార పదార్థాలు తీసుకునేటప్పుడు సరైన శుభ్రత లేకపోవడం వల్ల ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సున్న వారికి నులిపురుగులు చేరుటకు అవకాశం ఉన్నది, దాని ఫలితంగా శారీరక, మానసిక పెరుగుదల మీద ప్రభావం చూపి రక్తహీనత, పోషకాలలో లోపం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఏర్పడతాయి. వీటి నివారణకు ఆల్బెండజోల్ ఉపయోగపడుతుంది. కావున ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ మాత్రం నమిలి మింగ వలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఓబుల్ రెడ్డి, వృక్షశాస్త్ర అధిపతి ఎం శ్రీకాంత్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్రగుడి పల్లె లో ఘనంగా బీటెక్ రవిజన్మదిన వేడుకలు

ప్రజాభూమి పులివెందుల (సింహాద్రిపురం)



మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుడి పల్లె లో టిడిపి నాయకుడు అంబకపల్లి మునయ్య ఆధ్వర్యంలో పులివెందుల నియోజక వర్గం (బీటెక్ రవి) జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి జన్మదిన కేకును టిడిపి నాయకులతో కలిసి ఆయన కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని దేవుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, సిద్దయ్య, ఈశ్వరయ్య, బాల గంగన్న, బ్రహ్మయ్య, రమణ, కిషోర్, అభిరామ్, బాలాజీ, షేక్ బాబావాలి, తేజ, దుర్గా, భాస్కర్ ,రవి, అనిల్, సహదేవ రెడ్డి, శివగంగా, అరవింద్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో సోమవారం ఆ పార్టీ చక్రాయపేట మండల యువనాయకుడు సురభి సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు స్థానిక పట్టణంలోని మదర్ థెరిస్సా ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో అనాథ వృద్దులకు పండ్లు, బిస్కెట్లు పంచి పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ కార్యకర్తలు, రెడ్డి కిరణ్, రెడ్డి బాబు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నట్లు రవిశంకర్ తెలిపారు.

## శివాలయంలో పౌర్ణమి నాడు చండీ హెూమం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పట్టణంలోని అగస్త్యేశ్వరాలయంలో ఈనెల 12వ తేదీ బుధవారం పౌర్ణమి సందర్భంగా చండీ హెూమం నిర్వహిస్తున్నామని ఆలయ ఈ.ఓ కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. కావున భక్తులు ఈ హెూమాలలో పాల్గొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆలయంలో సంప్రదించాలని సూచించారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**ప్రజాభూమి, అనంతపురము**

"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు. ప్రజల నుంచి మొత్తం 405 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. అనంతరం జిల్లా కోపరేటివ్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోపరేటివ్స్, కోపరేటివ్ బిల్డ్ ఏ బెటర్ వరల్డ్ అనే పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి మల్లికార్జున, డిసిఓ అరుణకుమారి, డిసిసిబి సీఈవో సురేఖారాణి, డీఎల్సిఓ ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# రాప్తాడు మాజీ వైస్ ఎంపీపీ గవ్వల పరంధామ అనారోగ్యంతో మృతి







**ప్రజాభూమి, రాప్తాడు :**

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ రాప్తాడు మాజీ వైస్ ఎంపీపీ గవ్వల పరంధామ సోమవారం మృతి చెందాడు . గవ్వల పరంధామ తెదేపా ప్రభుత్వంలో 2014 నుండి 19 వరకు వైస్ ఎంపీపీ గా ప్రజలకు సేవలు అందించారు .2019 ఎన్నికల తర్వాత వైఎస్ఆర్సిపి పార్టీలో క్రియాశీలకంగా పని చేశారు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి . ఈయన మృతి విషయం తెలుసుకున్న ఎంపీ పార్థసారథి ,మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి , మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మహానంద రెడ్డి లు పరంధామ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు అదేవిధంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో మండల కన్వీనర్ పంపు కొండప్ప ,సర్పంచ్ సాకే తిరుపాల్ గంగలకుంట రమణ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు మంచి మిత్రులను కోల్పోయామని గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు చర్చించుకున్నారు .

# అత్యవసర పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



అత్యవసర పిల్లలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. సోమవారం హిందూపురం జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అత్యవసర పిల్లల విభాగాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న లాబోరేటరీ, దంత విభాగం, రిజిస్ట్రేషన్, ఫిజియోథెరపీ, కంటి చికిత్స విభాగం తదితర విభాగాలను కలియ తిరిగి పరిశీలించారు. ఆయా విభాగాల ద్వారా అత్యవసర పిల్లలకు అందించే వైద్య చికిత్సల గురించి వైద్యులు ప్రేమ్ కుమార్ తో అడిగి తెలుసుకున్నారు. అనంతరం అత్యవసర పిల్లల చికిత్స కేంద్రానికి అవసరమైన సౌకర్యాలు, ప్రస్తుతం పని చేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది, తదితర పోస్టుల వివరాలు, ఖాళీల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అత్యవసర చికిత్సల కోసం వచ్చే పిల్లల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు అందించాలన్నారు. ప్రభుత్వాలు ఎన్నో లక్షలాది రూపాయలను పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వివిధ పథకాల ద్వారా విడుదల చేయడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేయాల్సిన బాధ్యత అందరి పైనా ఉంటుందని తెలిపారు. ఆయా పథకాలు సంబంధిత పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. అవసరమైన అన్ని సహాయ సహకారాలను తమ అందిస్తామని ఎడిజే తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నవేరా, భాగ్య, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, శారద తదితరులు పాల్గొన్నారు.

# గర్భగుడిలో పాద, పద్మాల ఏర్పాటుకు ప్రత్యేక పూజలు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణంలోని గాంధీ సర్కిల్లో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయ గర్భగుడిలో పాద, పద్మ రాళ్ళ ఏర్పాటుకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భగుడి నిర్మిస్తున్న ప్రాంతంలో మూలవిరాట్ కు ముందు భాగంగా ఈ రాళ్ళను అమర్చడం సాంప్రదాయంగా నిర్వాహకులు తెలిపారు. వేద పండితుల మంత్రోచ్చారణల ప్రత్యేక పూజలు నిర్వహించి రాళ్లను అమర్చారు. త్వరితగతిన దేవాలయాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్ కుమార్, నాయకులు నెట్టప్ప, భాస్కర్, జె పి కే రాము, అమర్నాథ్, బాబు రెడ్డి, వెంకటేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




అమరావతిలో సోమవారం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్ష తన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉరవకొండ ఎమ్మెల్యే, రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్థలాల్ని కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు: ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరిక

**నగరపాలక సంస్థ గ్రీవెన్స్ లో ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే**



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

మున్సిపల్ కార్పొరేషన్ స్థలాలను కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. స్థానిక నగరపాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ స్థలాలు కబ్జాకు గురి కావడంపై ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. వెంటనే ఆక్రమించిన ప్రాంతంలో సర్వే చేయించి మున్సిపల్ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామితో కలసి ప్రజల నుంచిస్వయంగా ఫిర్యాదులు స్వీకరించారు. అధికారులతో కలిసి అర్జీదారులు ప్రతి ఒక్కరి సమస్య ఓపిగ్గా అడిగి తెలుసుకున్నారు. నగరంలోని సెంట్రల్ పార్క్ స్థలం కబ్జాకు గురైందని కొందరు ఫిర్యాదు చేయగా, మరికొందరు డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, తాగునీరు వంటి సమస్యల మీద అర్జీలు ఇచ్చారు. వీటన్నింటిపై తక్షణమే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెంట్రల్ పార్క్ స్థలం చాలా విలువైనదని, దీనిని కొందరు ఆక్రమించారని వెంటనే సర్వే చేపట్టి ఆక్రమించిన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామని అన్నారు. అలాగే ప్రసన్నాయపల్లి వద్ద 20 ఎకరాల స్థలం ఉందని, అది కూడా కబ్జాలకు గురైందని, దీనిని కూడా తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఈ సమస్య తీర్చడానికి 60 ఎం.ఎల్.డి. వాటర్ ప్లాంట్ మంజూరైందన్నారు. అయితే అది ఇప్పటికే పూర్తైందని, దీనిని త్వరలోనే అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే వివరించారు. మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ, ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం

**ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడతాం.**



**ప్రజా భూమి ,లేపాక్షి:**

శిల్ప, చిత్రకళకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో ఈనెల 25 నుండి ఒకటవ తేదీ వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిద్దామని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, టిడిపి మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, మండల ఉపాధ్యక్షులు ఆంజన రెడ్డి, గ్రామ పెద్దలు తీర్మానించారు. ఈ సందర్భంగా ఈవో నరసింహమూర్తి మాట్లాడుతూ, ఆగమ సాంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కాల పట్టిక మేరకు కార్యక్రమాలను నిర్వహిస్తామని, ఆ సమయానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ, శివరాత్రి సందర్భంగా నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఆలయంలో పూజలు దేవాదాయ శాఖ నిర్ణయించిన సమయం ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జాగారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. ఈ ఏడాది ప్రతి విషయంలోనూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన సూచనలు, సలహాలను ఇవ్వాలని గ్రామ ప్రజలు కోరారు. బ్రహ్మోత్స వాలకు వీరభద్ర అన్నదాన కమిటీ మూడు లక్షల రూపాయలను ఇచ్చేందుకు కమిటీ సభ్యులు ఒప్పుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా దేవాదాయ శాఖ ఉత్సవాల నిర్వహణ నిమిత్తం 8 లక్షల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 26వ తేదీన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఉపవాస దీక్షలో ఉన్న బ్రాహ్మణులు ఊరేగింపుగా తీసుకు రావడం జరుగుతుందని పేర్కొన్నారు. నాయకులు, భక్తులు, స్థానికులు పూజల సమయానికి ఆలయం చేరుకోవాలని చైర్మన్ కోరారు. టిడిపి కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ, బ్రహ్మోత్స వాల్లో గ్రామస్తులతో పాటు నాయకులు కూడా సమన్వయంతో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేద్దామన్నారు. సమస్యలకు చోటు ఇవ్వరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదినారాయణ,మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు గోపికృష్ణ, నాగరాజు, గ్రామ పెద్దలు మల్లన్న, సురేష్, చంద్రశేఖర్ గౌడ్ ,ప్రభాకర్ రెడ్డి, ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్, పురావస్తు శాఖ సహాయకులు రాము, దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున తదితరులు ఉన్నారు.

# భక్తజన సందోహం మధ్యన సిరివరంలో కోడి రంగనాథ స్వామి రథోత్సవం

**ప్రజా భూమి, లేపాక్షి**





మండల పరిధిలోని సిరి వరం గ్రామంలో కోడి రంగనాథ స్వామి రథోత్సవం భక్తజన సందోహం మధ్యన అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ట్రస్టీ రామచంద్రరావు ఆధ్వర్యంలో ఉదయం కోడి రంగనాథ స్వామి కి అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం పంచామృతా భిషేకం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని అలంకరించారు. వేద పండితులు రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో నవగ్రహ హెూమము, నారాయణ హెూమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కోడి రంగనాథ స్వామి కి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో లేపాక్షి వీరభద్రాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్, మండల టిడిపి కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు. 12 గంటలకు రంగనాథ స్వామి ఉత్సవ విగ్రహాలను గోవింద నామస్మరణ మధ్యన ఆలయం నుండి ప్రత్యేకంగా అలంకరించిన రథం వరకు భక్తులు తీసుకువచ్చారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై కూర్చుండబెట్టి గోవింద నామస్మరణల మధ్యన రథం ముందుకు సాగింది. ఈ రథోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సిరివరం, మానేపల్లి గ్రామస్తుల తో పాటు కర్ణాటక వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మ రథోత్సవం సందర్భంగా పలువురు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కోడి రంగనాథ స్వామి రథోత్సవ సందర్భంగా రాత్రి చిన్నారులు చేసిన సాంప్రదాయం నృత్యాలు అందరినీ అలరించాయి.

# కూటమి ప్రభుత్వం వచ్చాకే రోడ్లు వేస్తున్నాం

**గత ఐదేళ్లలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా.. రోడ్ల నిర్మాణం ఊసే లేదు**

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలు**



**ప్రజాభూమి, అనంతపురము**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వరుస రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా.. రోడ్డు వేయాలన్న ఆలోచన చేయలేదని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. సోమవారం రుద్రంపేట పంచాయతీలోని విశ్వశాంతి నగర్ లో సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. రూ.20 లక్షల జడ్పీ నిధులతో ఈ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అధికారులు, స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడి అక్కడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన 6నెలల్లో 4 పంచాయతీల్లో రూ.6కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గతంలో ఈ రోడ్డు గురించి వైసిపి నాయకులు పట్టించుకున్న పాపన పోలేదని విమర్శించారు. అంతేకాకుండా రుద్రంపేట–తగరకుంట మార్గంలో గత ఇదేళ్లలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. కేవలం 6నెలల్లోనే రోడ్డు పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులు నాణ్యతగా ఉండాలని సంబంధిత కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీలు, చెట్ల పెంపకం వంటివి కూడా చేయాలన్నారు. రుద్రంపేట పంచాయతీని ప్రగతి వైపు నడిపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో దివాకర్, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, బోయపాటి బాలప్ప, రుద్రంపేట పంచాయతీ టిడిపి అధ్యక్షుడు ఎస్ఎం భాష, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకోండి

**-రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక**
**-గుంతపల్లి ఘటనను రాజకీయం చేసి మాపై నెట్టుతారా..?**
**-మా దృష్టి అభివృద్ధి వైపు ఉంది.. మీపై వచ్చేలా చేసుకోవద్దు**
**-మీ ఆధిపత్య పోరులోకి మా కుటుంబాన్ని ఎందుకు తీసుకొస్తారు**



**ప్రజాభూమి, రాప్తాడు:**

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. సోమవారం అనంతపురం నగరంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా వారు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. కనగానపల్లి మండలం గుంతపల్లి గ్రామంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను రాజకీయం చేస్తూ.. మా కుటుంబంపై విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ ఘటనలో రెండు వైపుల వారికి గాయాలయ్యాయని.. దానిని మేము వైసీపీ చేసిన దాడిగా చెప్పలేదన్నారు. గతం నుంచి వారి మధ్య మనస్పర్థలు, వ్యక్తిగత కారణాలతో గొడవ పడితే తెలుగుదేశం పార్టీకి, పరిటాల కుటుంబానికి ఆపాదిస్తారా అంటూ నిలదీశారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని దాడులు చేశారో.. ఎంత మంది మీద అక్రమ కేసులు పెట్టించారో లెక్కే లేదన్నారు. పైగా పోలీసుల గురించి, పోలీస్ వ్యవస్థ గురించి ప్రకాష్ రెడ్డి మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. పోలీస్ వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థల్ని నాశనం చేయడంతో పాటు వాటిని మీ స్వార్థం కోసం వాడుకున్న సంగతి మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్ ఇప్పుడు నిద్రలేచి కబడ్దార్ అంటూ అరుస్తున్నారని సునీత ఫైర్ అయ్యారు. గతంలో మీరు చేసిన వాటి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత బాగుంటుందన్నారు. సభ్యత, సంస్కారం ఉంది కాబట్టి చెప్పడం లేదన్నారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని అరాచకాలు, దౌర్జన్యాలు చేసినా వాటిని పట్టించుకోకుండా తాము నియోజకవర్గ అభివృద్ధి గురించి మాత్రమే దృష్టి పెట్టామన్నారు. అదే మీరు చేసిన వాటికి ప్రతీకారం తీర్చుకోవాలని ఆలోచన వచ్చినా.. లేదా మీరన్నట్టు రాజకీయంగా చూడాల్సి వస్తే ఆ కథ వేరేలా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం ఓ వైపు ప్రకాష్ రెడ్డి, ఇంకో వైపు గోరంట్ల మాధవ్ ప్రాకులాడుతున్నారని.. వారిలో వారికే పొసగక అంతర్గత కలహాలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న సంఘటనలు జరిగితే దానికి రాజకీయాల్ని ఆపాదించుకుంటూ అమాయక కార్యకర్తల్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న గొడవలు జరిగినా వాటిపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మీరు నోరు అదుపులో పెట్టుకోవాలని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు .

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677